


మన
# జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

MJP NEWS TELUGU

సంపుటి : 6 | సంచిక : 87 | పేజీలు : 8 | వెల : రూ.2/- శుక్రవారం 24 ఏప్రిల్ 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool







## గ్రీన్ ఎనర్జితోనే ఏపీకి భవిష్యత్తు

**మరో రంగారెడ్డి కానున్న అనకాపల్లి**

**పరిశ్రమల రాకతో మెండుగా ఉద్యోగావకాశాలు**

**ఉపాధి కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన పనిలేదు**

**రెన్యూ ఎనర్జీ ప్లాంట్‌కు శంకుస్థాపనలో సిఎం చంద్రబాబు**

**అనకాపల్లి,మన జనప్రగతి ఏప్రిల్ 23:** విశాఖకు ఎక్కువ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇక్కడ పరిశ్రమలో ఈ ప్రాంతం అభివృద్ధికి అవకాశాలు పెరిగాయని, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు వస్తున్నాయని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో పర్యటించిన సీఎం.. రెన్యూ ఎనర్జీ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గ్రీన్ ఎనర్జీతోనే ఏపీకి భవిష్యత్తు అని స్పష్టం చేశారు. ఆర్టీసీ మిగతా2లో...

## బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాదే విజయం


**మే4న రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతాం**

**ప్రశాంత వాతారణంలో ఎన్నికలు జరగడం విశేషం**

**నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ**



**కోల్‌కతా,మన జనప్రగతి ఏప్రిల్ 23:** బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తప్పకుండా విజయం సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గతంలో మనం చూసుకుంటే భారీగా ఓటింగ్ జరిగిన ప్రాంతాల్లో భాజపా ఘన విజయం సాధించింది. బెంగాల్‌లో కూడా మే 4న భాజపా చరిత్ర సృష్టించనుంది. ఆ తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు పంచి వేడుక చేసుకుందాం. దాంతో పాటు ఝాల్‌ముఢీ కూడా పంచుతాం. ఈ మధ్యే నేను విన్నాను. ఝాల్‌ముఢీ కొందరికి షాక్ కొట్టించింది. అది నేను తింటే మంట మాత్రం టీఎంసీకి తగిలిందని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అయిదు దశాబ్దాలుగా రాజకీయాల్లో మిగతా2లో...




## ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**అదుపుతప్పి ముందున్న వాహనాలను ఢీకొన్న ట్రక్కు**

**వాహనాలు ఢీకొనడంతో మంటలు**

**చెలరేగి 11మంది సజీవ దహనం**


## హంతకుల్ని తయారు చేసే ఫ్యాక్టరీ వైసీపీ

- మంత్రి సవిత సంచలన వ్యాఖ్యలు




## మూడోరోజు సింగపూర్‌లో మంత్రుల పర్యటన

**ప్రతిష్ఠాత్మకమైన పీఎస్‌ఏను సందర్శించిన బృందం**



**అమరావతి,మన జనప్రగతి ఏప్రిల్ 23:** ఆంధ్రప్రదేశ్ మంత్రుల బృందం సింగపూర్‌లో మూడో రోజు గురువారం పర్యటిస్తోంది. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పీఎస్‌ఏను సందర్శించింది. పోర్టు నిర్వహణలో అత్యాధునిక సాంకేతికతను ఏ విధంగా వినియోగిస్తున్నారో మంత్రులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సింగపూర్‌లోని ఖాం ఆధ్వర్యంలో నడుస్తున్న టువాస్ పోర్ట్.. 2040 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆటోమేటెడ్ టెర్మినల్‌గా రికార్డు సృష్టించబోతోంది. ఈ పోర్టులో అమలవుతున్న వినూత్న పద్ధతులను మంత్రుల బృందం ప్రత్యేకంగా మిగతా2లో...

## పోలింగ్ ప్రశాంతం

**● తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో రికార్డు స్థాయిలో ఓటింగ్ ● బెంగాల్‌లో ఘర్షణలు.. పోలింగ్ కేంద్రాల వద్ద ఉద్రిక్తం ● ఓటేసిన సినీతారలు, ప్రముఖులు**



**న్యూఢిల్లీ,మన జనప్రగతి ఏప్రిల్ 23:** తమిళనాడు, పశ్చిమ బెంగాల్(తొలివిడత) అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ రెండు రాష్ట్రాల్లోనూ రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. గతంతో పోల్చితే పశ్చిమబెంగాల్‌లో 91.35 శాతం నమోదైనట్టు ఎన్నికల సంఘం వెల్లడించింది. తమిళనాడులో 82.24శాతం పోలింగ్ నమోదైంది. చెన్నైలో 84.29 శాతం పోలింగ్ నమోదు కాగా బెంగాల్‌లోని దక్షిణ్ దినాజ్‌పూర్‌లో అత్యధికంగా 93.12శాతం పోలింగ్ నమోదైనట్టు మిగతా2లో...

## హైకోర్టు తొలి మహిళా సిజెగా జస్టిస్ లిసా గిల్

**అభినందనలు తెలిపిన సిఎం చంద్రబాబు**






## నేటినుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

**తిరిగి జూన్ 12న పాఠశాలలు ప్రారంభం**

**ఆర్టీసీ సమ్మెతో గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి**

**హైదరాబాద్,మన జనప్రగతి ఏప్రిల్ 23:** తెలంగాణలోని పాఠశాల విద్యార్థులకు వేసవి సెలవుల సందడి మొదలైంది. పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం 23తో ప్రస్తుత విద్యా సంవత్సరం అధికారికంగా ముగిసింది. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వేసవి విరామం ప్రారంభం కానుంది. ప్రభుత్వ క్యాలెండర్ ప్రకారం, ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు సెలవులు కొనసాగుతాయి. దాదాపు 50 రోజుల సుదీర్ఘ విరామం మిగతా2లో...

## కెసిఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్మేది..?

**హైకోర్టు తీర్పు పుణ్యం రేవంత్ రెడ్డిదే**

**మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**




**హైదరాబాద్,మన జనప్రగతి ఏప్రిల్ 23:** కాళేశ్వరం అంశంలో హైకోర్టు తీర్పుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఊరట కలిగించింది హైకోర్టు కాదని.. రేవంత్ రెడ్డి ప్రభుత్వమంటూ వ్యాఖ్యానించారు. గురువారంఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబంపై అనేక ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చి రెండేళ్ళైనా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్ములేకే తమపై విమర్శలు చేస్తున్నారని మిగతా2లో...



## ఐఎఎస్ అహ్మద్‌బాబుపై హైకోర్టు సీరియస్

**వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశం**

**ఇన్నాళ్లూ ఎందుకు ఉపేక్షించారని సిఎస్‌కు ప్రశ్న**

**అమరావతి,మన జనప్రగతి ఏప్రిల్ 23:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని సీనియర్ ఐఏఎస్ అధికారి అహ్మద్ బాబుపై ఏపీ హైకోర్టు నిప్పులు చెరిగింది. ఉద్యోగుల పట్ల రాగద్వేషాలతో వ్యవహరించే వ్యక్తి ఐఏఎస్ అధికారిగా కొనసాగడానికి వీల్లేదని ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు చేసింది. చట్టం అన్నా, కోర్టు ఉత్తర్వులన్నా ఆయనకు గౌరవం లేదని న్యాయస్థానం మండిపడింది. బీపీసీ నిర్వహించి, మిగతా2లో...

## ఆర్టీసీ సమ్మెకు ప్రభుత్వానిదే బాధ్యత

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు**



# గ్రీన్ ఎనర్జీతోనే ఏపీకి భవిష్యత్తు

(మొదటి పేజీ తరువాయి)

బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తామని.. అన్ని బస్సులను ఏసీ బస్సులుగా మారుస్తామని చెప్పారు. అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లా చేస్తామని అన్నారు. ఈ జిల్లాను అదృష్టం వరించిందని.. భారీగా పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. దేశంలోనే అనకాపల్లి నంబర్‌వన్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. భారీ పెట్టుబడులతో అనకాపల్లి జిల్లా అదరగొడుతోందని, దేశంలోనే నంబర్ వన్ జిల్లాగా తయారవుతుందని తెలిపారు. రాంబిల్లిలో రూ.5,400 కోట్ల పెట్టుబడితో రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ నిర్మిస్తున్న క్లీన్ ఎనర్జీ ప్లాంట్‌కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఇటీవలే రూ.1.36 లక్షల కోట్లతో ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ కంపెనీకి శంకుస్థాపన చేసినట్లు గుర్తుచేశారు. క్లీన్ ఎనర్జీ ప్లాంట్ ప్రాజెక్టు ద్వారా 2,100 మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుంది. అత్యంత వెనుకబడిన తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా దేశంలో ధనిక జిల్లాగా మారింది. ఇప్పటికే విశాఖలో పూర్తిగా పరిశ్రమలు వచ్చాయి. ఇకపై ఏ పెట్టుబడులు వచ్చినా అనకాపల్లి జిల్లాకే వస్తాయి. అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లాగా చేసే బాధ్యత నాది. రాష్ట్రంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రాంబిల్లిలోని సోలార్ ఇన్‌ఘాట్ వేఫర్ ఉత్పత్తితో విదేశాలపై ఆధారపడే పరిస్థితి పోతుంది. ప్రధాని మోదీ ఆత్మనిర్భర్ భారత్ కలల సాకారానికి ఇదే నిదర్శనం అన్నారు. ఇటీవలే ఆర్సెలార్ స్టీల్ కంపెనీ వచ్చిందన్నారు. ఉత్తరాంధ్రకు ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయని.. ఇక ఉద్యోగాల కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం ఉండదని సీఎం అన్నారు. ఉద్యోగాల కోసం ఏపీకి రావాల్సిన పరిస్థితి తీసుకొస్తామని తెలిపారు. ఏడాదిలోగా ఉత్తరాంధ్రకు గోదావరి నీళ్లు తీసుకొస్తామన్నారు. జులైలో భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రారంభిస్తామని సీఎం వెల్లడించారు. వైసీపీ పాలనలో ఎక్కడ చూసినా అవినీతే జరిగిందని ముఖ్యమంత్రి ఆరోపించారు. 2019-24 మధ్య ఏపీలో విధ్వంసం జరిగిందని విమర్శించారు. విద్యుత్ రంగాన్ని వైసీపీ కుప్పకూల్చిందని మండిపడ్డారు. జగన్ పాలనలో విద్యుత్ ఛార్జీలు పెంచారని.. ఉచితంగా కరెంట్ వచ్చే సోలార్‌ను వినియోగించుకోలేదన్నారు. విద్యుత్ సంస్థలపై రూ.12 వేల కోట్ల భారం మోపారన్నారు. వైసీపీ హయాంలో పరిశ్రమలు వెనక్కిపోయాయని సీఎం అన్నారు. సొంత బాబాయ్‌నే చంపిన చిల్లర పార్టీ వైసీపీ అంటూ మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీలకు 2 కిలోవాట్ల వరకు ఉచితంగా ఇస్తామని తెలిపారు. 'ప్రతి ఇంటిపై సోలార్ అమర్చుకోండి.. రాయితీ ఇస్తాం' అని ప్రకటించారు. 23 లక్షల మంది రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్, 22 లక్షల మంది ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. రూ.4 వేల కోట్లకుపైగా ట్రూడౌన్ ఛార్జీల భారం తగ్గించామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. 2000లోనే విద్యుత్ రంగ సంస్కరణలు మొదలుపెట్టాం. 2019-24 మధ్య కాలంలో విద్యుత్ రంగం కుప్పకూలింది. ఉచిత సోలార్ కరెంటు వాడకుండా రూ.9వేల కోట్లు చెల్లించారు. విద్యుత్ సంస్థలపై రూ.1.12 లక్షల కోట్లు భారం మోపారు. విద్యుత్ ఛార్జీలు తొమ్మిదిసార్లు పెంచి ప్రజలపై రూ.32వేల కోట్ల భారం మోపారు. కేంద్రం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా సాగుతుంటే.. ఏపీ 160 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యంగా ముందుకెళ్తోంది. గ్రీన్ ఎనర్జీ వల్ల రూ.10 లక్షల కోట్ల మేర పెట్టుబడులు వస్తాయి. 22 నెలల వ్యవధిలో 117 ప్రాజెక్టులు క్లియర్ చేశాం. రూ.5.95 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. మొత్తం 4.76 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. ఇప్పటికే 160 గిగావాట్లలో 90 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ తయారీకి అనుమతులు మంజూరు చేశాం. గ్రీన్ ఎనర్జీలో ఎన్టీపీసీ రూ.1.85 లక్షల కోట్లు ఖర్చు పెట్టబోతోంది. వచ్చే ఏడాది ఈ పనులు కూడా ప్రారంభమవుతాయి. త్వరలో 1,050 ఎలక్ట్రిక్ బస్సులు తీసుకొస్తున్నాం. వెయ్యికిపైగా ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశాం. త్వరలో మరో 444 ఎలక్ట్రిక్ బస్సులు వస్తాయి. మూడేళ్లలో 5 వేలకుపైగా ఛార్జింగ్ స్టేషన్లు వస్తాయి. రాబోయే రోజుల్లో ఆర్టీసీ బస్సులన్నీ ఎలక్ట్రిక్‌వే వస్తాయని చంద్రబాబు అన్నారు.

# బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాదే విజయం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నానని, ఈ ఎన్నికల్లో మాత్రమే హింస తక్కువగా జరిగిందని పేర్కొన్నారు. ఎన్నికలు ఇంత ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగడం కీలకమైన పరిణామం అన్నారు. పశ్చిబెంగాల్ లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ కి ఝుల్మురి భయంకరమైన షాక్ ఇచ్చిందని ప్రధాని మోడీ అన్నారు. టిఎంసి చొరబాటు దారులకు ఆశ్రయం కల్పించడం, మహా జంగల్ రాజ్ ను పోత్సహిస్తోందని మోడీ ఆరోపించారు. బెంగాల్ లో బిజెపి అధికారంలోకి వస్తే మతువా, నమశూద్ర వర్గాలకు ఆశ్రయం కల్పిస్తామని మోడీ కృష్ణనగర్లో జరిగిన ఎన్నికల ర్యాలీలో హామీనిచ్చారు.. ఈ ర్యాలీలో మోడీ ప్రసంగించారు. 'మీరు బిజెపి- ఎన్డిఎ విజయ పతాకాన్ని ఎగురవేయా లి. మే 4న బెంగాల్లో బిజెపి విజయోత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేస్తారు. ఝుల్మురిని కూడా అందజేస్తారు. ఝుల్మురి కొంతమందికి పిడుగులాంటి షాక్ ఇచ్చింది. నేను ఝుల్మురి తిన్నాను. కానీ ఆ ఝుల్ (మసాలా) టిఎంసిని తాకింది' అని అన్నారు. బెంగాల్ ప్రజలు టిఎంసి పాలనను వ్యతిరేకిస్తున్నారు. 15 ఏళ్ల క్రితం కమ్యూనిస్టులను వ్యతిరేకించారు. ఇప్పుడు టిఎంసి జంగిల్ రాజ్ కి వ్యతిరేకంగా నిలబడ్డారు. దీనికి అణచివేతదారులు, అవినీతిపరులే జవాబుదారీగా ఉంటారు. మా మంత్రం సబ్కా సాథ్, సబ్కా వికాస్ అని మీకు తెలుసు. మే 4వ తేదీ తర్వాత పశ్చిమ బెంగాల్లో సుపరిపాలనకు కొత్త హామీ ప్రారంభం కానుందని అన్నారు. మతువా సమాజం, నమశ్రూద సమాజం, శరణార్థి కుటుంబాలు టిఎంసికి భయపడాల్సిన పనిలేదు. మీకు ఎవరు హానీ చేయలేరు. ఆశ్రయం, గౌరవం కోరుతూ భారతదేశానికి వచ్చిన వారందరికీ తాను అండగా నిలుస్తారని మోడీ హామీనిచ్చారు. బెంగాల్లో ఏర్పడే బిజెపి ప్రభుత్వం సిఎఎ కింద పౌరసత్వం మంజూరు చేసే పక్రియను వేగవంతం చేస్తోందని మోడీ అన్నారు.

# కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం

- బ్లూ. గ్రీన్‌లివబుల్ సిటీగా నూతన రాజధాని
- నూతన ప్రాజెక్టులు, ఐకానిక్ వంతెన, విద్యాసంస్థలకు ఆమోదం
- బిట్స్ లాంటి సంస్థ ఏర్పాటు కావడం హర్షణీయం
- సిఆర్‌డిఏ సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి,మన జనప్రగతి ఏప్రిల్ 23:** రాజధానిని అనుసంధానిస్తూ కృష్ణానదిపై నిర్మించే వంతెన ఐకానిక్‌గా ఉండాలని, బ్లూ. గ్రీన్‌లివబుల్ సిటీగా నూతన రాజధానిని నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి ఆధ్యక్షతన సిఆర్‌డిఏ అథారిటీ సమావేశం జరిగింది. దీనిలో నూతన ప్రాజెక్టులు, ఐకానిక్ వంతెన, విద్యాసంస్థల ఏర్పాటు వంటి అంశాలపై పలు ఆమోదాలు తెలిపారు. ఈ సమావేశానికి సిఆర్‌డిఏ, ఎడిఐసిఎల్, ఆర్థిక, అటవీశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. పలు ప్రతిపాదనలపై చర్చించారు. బిట్స్‌పిలానీ లాంటి ప్రతిష్టాత్మక విద్య సంస్థల క్యాంపస్‌లతో అమరావతి నగరం కీలకమైన విద్యా కేంద్రంగా నిలుస్తుందని సిఎం తెలిపారు. ఎపిలో మళ్లీ పెట్టుబడులపై విశ్వాసం వచ్చిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రెన్యూ ఎనర్జీ లాంటి సంస్థలు ఇంగాట్ సోలార్ వేఫర్ ఉత్పత్తికి అనకాపల్లిలో యూనిట్ ఏర్పాటు చేస్తోందని సిఎం తెలిపారు. అలాగే రివర్‌ఫ్రంట్, ఎల్‌పిఎస్ లేఅవుట్ల నిర్మాణం, పనుల పురోగతిపైనా చర్చించారు. గతంలో భూములు పొందిన సంస్థలు పనులు వేగవంతంగా చేస్తున్నాయా లేదా వెంటనే పరిశీలించాలని సిఎం ఆదేశించారు. 2027 నుండి అమరావతి క్యాంపస్ అడ్మిషన్లు ప్రారంభిస్తామని బిట్స్ పిలానీ ప్రతినిధులు సిఎం చంద్రబాబునాయుడికి తెలిపారు. గురువారం వెలగపూడి సచివాయలంలో సిఎం వారు కలిశారు. రాజధాని ప్రాంతంలో నిర్మిస్తున్న క్యాంపస్ పురోగతిపై వివరించారు. అమరావతి క్యాంపస్ ఐకానిక్‌గా నిర్మిస్తున్నామని, క్వాంటం, ఎఐ విభాగాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. క్వాంటం టెక్నాలజీలో స్టార్టప్‌లను ప్రోత్సహించేలా ప్రణాళికలు చేయాలని వారికి సిఎం సూచించారు. క్యాంపస్ కోసం రూ.250 కోట్ల మేర వ్యయం చేస్తున్నామని, మూడుదశలుగా దీన్ని నిర్మిస్తున్నామని వివరించారు. మొత్తం పదివేల మంది చదువుకునేలా క్యాంపస్ ఉంటుందని పేర్కొన్నారు. సమావేశం సందర్భంగా రాజధాని నిర్మాణంలో వివిధ ప్రతిపాదనలపై చర్చ జరిగింది. హరిత, నీలి నగరంగా రాజధాని నిర్మాణం జరుగుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీపై మళ్లీ పెట్టుబడిదారులకు విశ్వాసం పెరిగిందని చెప్పారు. రాజధానిని అనుసంధానిస్తూ కృష్ణానదిపై.. ఐకానిక్‌గా బ్రిడ్జి నిర్మించాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు.

# నేటినుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత, జూన్ 12న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. సాధారణంగా ఏప్రిల్ నెలాఖరు వరకు తరగతులు నిర్వహించేవారు, కానీ ఈసారి ఎండలు తీవ్రమవుతుండటంతో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగానే సెలవులు ప్రకటించారు. విద్యా సంవత్సరం చివరి రోజైన గురువారంతో తరగతులు ముగియనుండటంతో, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ఒక ముఖ్యమైన ఆదేశాన్ని జారీ చేసింది. అన్ని ప్రభుత్వ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు , కేజీబీవీలలో 'తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం' నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశాల్లో విద్యార్థుల ప్రగతి నివేదికలను అందజేయడమే కాకుండా.. వేసవి కాలాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో చర్చించారు. వరుస పరీక్షల ఒత్తిడి తర్వాత విద్యార్థులకు ఈ 50 రోజుల సెలవులు గొప్ప ఉపశమనాన్ని ఇస్తాయి. అయితే ఎండలు ఎక్కువగా ఉన్నందున, పిల్లలు బయట తిరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. మొత్తానికి సందడి, కేరింతల మధ్య పిల్లల వేసవి విడిది రేపటి నుంచే ప్రారంభం కాబోతోంది. అయితే ఆర్టీసీ సమ్మెతో గ్రామాలకు వెళ్లాలనుకున్న వారికి తీవ్రనిరాశ ఎదురయ్యింది. సమ్మెతో ఊళ్లకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. సమ్మె ముగిస్తేనే ఎక్కడికైనా వెళ్లడానికి అవకాశం ఉంటుంది.

# ఐఎఎస్ అహ్మద్‌బాబుపై హైకోర్టు సీరియస్

(మొదటి పేజీ తరువాయి)



అర్హులైన వారికి పదోన్నతులు కల్పించకుండా ఫైళ్లను తొక్కిపెడతారా? ఇది ఉద్యోగులను వేధించడం కాదా? వారి జీవితాలతో ఆటలాడుతారా? అంటూ ధర్మాసనం నిలదీసింది. అహ్మద్ బాబుపై ఇన్ని ఆరోపణలు వస్తున్నా ప్రభుత్వం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎందుకు మౌనంగా ఉన్నారని కోర్టు ప్రశ్నించింది. ఆయన్ను ఇంకా అదే పోస్టులో ఎందుకు కొనసాగిస్తున్నారని, ఇటువంటి వారిని తక్షణమే 'లూప్‌లైన్'లో వేయాలని సూచించింది. అహ్మద్ బాబుపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరతామని హైకోర్టు హెచ్చరించింది. ఒకవేళ ఆరోపణలు నిజమని ఆధారాలు ఉంటే, ఆయన్ను సర్వీసు నుంచి డిస్మిస్ చేయాలని కూడా ఆదేశిస్తామని స్పష్టం చేసింది. అహ్మద్ బాబు వ్యవహారంపై బాధితుడు/పిటిషనర్ ఇచ్చిన వినతిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇప్పటి వరకు తీసుకున్న చర్యలేమిటో తమ ముందు ఉంచాలని అడ్వకేట్ జనరల్‌ను కోర్టు ఆదేశించింది. ఒకవేళ మాకు అధికారం ఉంటే ఇప్పుడే అహ్మద్ బాబును సస్పెండ్ చేసేవాళ్లమని కోర్టు వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ వ్యవహారంపై తదుపరి విచారణను హైకోర్టు నేటికి వాయిదా వేసింది. ఉన్నత స్థాయి అధికారిపై న్యాయస్థానం ఇంత కఠినంగా స్పందించడం ఇప్పుడు ఏపీ అధికార వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**లక్నో,మన జనప్రగతి ఏప్రిల్ 23:** ఉత్తర్‌ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఒక ట్రక్కు అదుపుతప్పి పలు వాహనాలను ఢీకొట్టడంతో 11 మంది సజీవ దహనమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు లసోడా ప్రాంతం వైపు వెళుతున్న ఓ ట్రక్కు బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో అది అదుపుతప్పి ముందువెళుతున్న కారును, కంటైనర్‌ను ఢీకొట్టింది. ఈ క్రమంలో కంటైనర్ దానిముందు ప్రయాణికులతో వెళుతున్న ఓ బొలేరును ఢీకొట్టడంతో మంటలు చెలరేగాయి. దీంతో బొలేరోలోని 11 మంది ప్రయాణికులు మంటల్లో చిక్కుకొని సజీవదహనం అయ్యారు. ఈ ప్రమాదానికి కారణమైన ట్రక్కు డ్రైవర్ కూడా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక దళాలు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చి.. డ్రైవర్‌ను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. మృతుల వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయని, ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తును కూడా ప్రారంభించినట్లు తెలిపారు. ప్రమాదం నేపథ్యంలో ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

# హంతకుల్ని తయారు చేసే ఫ్యాక్టరీ వైసీపీ

**అమరావతి,మన జనప్రగతి ఏప్రిల్ 23:** సమాజం కోసం మంచి చేసే నాయకుల్ని తయారు చేసే ఫ్యాక్టరీ తెలుగుదేశం అయితే హంతకుల్ని తయారు చేసే ఫ్యాక్టరీ వైసీపీ అంటూ మంత్రి సవిత వ్యాఖ్యానించారు. హత్యలు చేయటం, సాక్షుల్ని బెదిరించటం, రేటు మాట్లాడటం, కుటుంబసభ్యులను, జడ్జిలను కూడా బెదిరించాలని చూడటం జగన్‌కు అలవాటు అంటూ మండిపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ తరహాలోనే వైసీపీ నాయకులు శవరాజకీయాలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. తండ్రి శవం పెట్టుకుని రాజకీయం చేయటం, బాబాయ్ గొడ్డలి పోటు ఘటనలను ఇప్పటికే చూశామని మంత్రి తెలిపారు. చంపటం, రౌడీలను, గూండాలను తయారు చేయటమే వైసీపీ పనిగా పెట్టుకుందన్నారు మంత్రి. అనంత బాబును జగన్ నెత్తిన పెట్టుకోవటంతోనే దళితుడైన సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ సైకో తనానికి పరాకాష్టగా అనంత బాబు వ్యవహారం ఉందన్నారు. సుబ్రహ్మణ్యం హత్య కేసు నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రభుత్వం వదలదని స్పష్టం చేశారు. గతంలో ఏమరపాటు ఉండి ఉండొచ్చేమో కానీ ఇప్పుడు ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు. జగన్ వల్ల బలయ్యేవారిలో బీసీలు, దళితులే ఎక్కువ మంది ఉన్నారని మంత్రి సవిత పేర్కొన్నారు.

# మూడోరోజు సింగపూర్‌లో మంత్రుల పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

అధ్యయనం చేసింది. పోర్టులో కంటైనర్లను ఒక చోటు నుంచి మరొక చోటికి తరలించడానికి ఉపయోగిస్తున్న డ్రైవర్ లేని ఎలక్ట్రిక్ వాహనాల పనితీరును చూసి మంత్రులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. భారీ క్రేన్లను ఆపరేటర్లు నేరుగా కాకుండా.. రిమోట్ కంట్రోల్ ద్వారా నియంత్రించే విధానాన్ని పరిశీలించారు. షిప్పింగ్, లాజిస్టిక్స్ రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్మార్ట్ వ్యవస్థల ద్వారా కార్యకలాపాలను ఎలా వేగవంతం చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ అధ్యయన పర్యటనలో రాష్ట్ర మంత్రులు నారాయణ, బి.సి. జనార్దన్ రెడ్డి, అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. సాయంత్రం 6గంటలతో పోలింగ్ సమయం ముగియగా.. అప్పటికే క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసేందుకు అనుమతించారు.తమిళనాడులో 234 స్థానాలకు, పశ్చిమ బెంగాల్‌లో తొలివిడతలో భాగంగా 152 స్థానాలకు పోలింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఉదయం 7గంటలకే పోలింగ్ ప్రారంభమైనప్పటికీ ఓటర్లు ఎండను సైతం లెక్క చేయకుండా భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొలి గంటల్లోనే పలువురు ప్రముఖులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తన కుటుంబసభ్యులతో వచ్చి ఓటు వేశారు. సినీతారలు, ప్రముఖ రాజకీయ నాయకులు రజనీకాంత్, కమల్‌హాసన్, టీవీకే అధినేత విజరు తదితరులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. **పశ్చిమబెంగాల్‌లో అక్కడక్కడ ఉద్రిక్తతలు** పశ్చిమ బెంగాల్‌లోని పలు జిల్లాల్లో ఉద్రిక్తత, అశాంతి నెలకొన్నట్టు వార్తలు వచ్చాయి. ముర్షిదాబాద్‌లో టీఎంసీ కార్యకర్తలకు, ఏయూజేపీ వ్యవస్థాపకుడు హుమాయున్ కబీర్‌కు మధ్య ఘర్షణ జరిగింది.సిలిగురిలో టీఎంసీ, బీజేపీ కార్య కర్తల మధ్య వేర్వేరు ఘర్ష ణలు జరిగినట్టు సమా చారం. కుమార్ గంజ్‌లో తన పోలింగ్ ఏజెంట్లను పలు బూత్‌ల నుంచి తొల గించారని బీజేపీ అభ్యర్థి సువేందు సర్కార్ ఆరోపిం చారు.తనపై దాడి జరిగిం దనీ ఆయన పేర్కొన్నారు.

# హైకోర్టు తొలి మహిళా సిజెగా జస్టిస్ లిసా గిల్

**అమరావతి,మన జనప్రగతి ఏప్రిల్ 23:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా నియమితులైన జస్టిస్ లిసా గిల్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ చరిత్రాత్మక మైలురాయి.. ఉన్నత న్యాయవ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపొందించే దిశగా కీలక ముందడుగును సూచిస్తోందని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. సివిల్, క్రిమినల్, రాజ్యాంగ సంబంధిత విభిన్న కేసులను సమర్థంగా నిర్వహిస్తూ.. విశిష్టమైన, ఆదర్శప్రాయమైన న్యాయవృత్తిని నిర్మించుకున్నారని తెలిపారు. న్యాయం పట్ల నిబద్ధతతో గౌరవాన్ని సంపాదించుకున్నారని చెప్పారు. జస్టిస్ లిసా గిల్ పదవీకాలం విజయవంతంగా, స్ఫూర్తిదాయకంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా జస్టిస్ లిసా గిల్ నియమితులైన విషయం తెలిసిందే. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ ఈ నియామకానికి ఆమోదముద్ర వేయడంతో కేంద్ర న్యాయశాఖ బుధవారం నోటిఫికేషన్ జారీచేసింది. సీజేగా జస్టిస్ లిసా గిల్ నియామకం ఈ నెల 25 నుంచి అమల్లోకి వస్తుందని అందులో పేర్కొంది. హైకోర్టు ప్రస్తుత సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ఈ నెల 24న పదవీ విరమణ చేయనున్నారు.

# ఆర్టీసీ సమ్మెకు ప్రభుత్వానిదే బాధ్యత

**హైదరాబాద్,మన జనప్రగతి ఏప్రిల్ 23:** కార్మికుల పక్షాన ఉంటానని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ ఇద్దరే అంటూ వ్యాఖ్యానించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని రాంచందర్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మెపై ఆయన తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వం అసలు సమస్యలు పక్కన పెట్టి కేబినెట్ అంటూ కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. పీఆర్సీ మీద అప్పుడు కేసీఆర్ మాట ఇచ్చి తప్పారని గుర్తుచేశారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని విమర్శించారు. అన్ని జిల్లాల వ్యాప్తంగా బీజేపీ పార్టీ కార్యకర్తలు వారికి మద్దతుగా ఉంటారని తెలిపారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని.. లేదంటే బీజేపీ తరుపున ఆందోళనలో పాల్గొంటామని అన్నారు. రేపు(శుక్రవారం) ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరపాలని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

# కెసిఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్మేది..?

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. రెండేళ్లు ఫామ్‌హౌస్‌లో పడుకుని ఇప్పుడు మళ్లీ కేసీఆర్ మోటార్లకు మీటర్లు అంటున్నారని కేంద్ర మంత్రి సెటైర్ విసిరారు. పదేళ్ల నుంచి అదే పాట పడుతున్న కేసీఆర్ ఒక్కరోజూ దాన్ని నిరూపించలేకపోయారని విమర్శించారు. మైక్ దొరికితే ఆయనంత మేధావి ఎవరూ లేరని కేసీఆర్ అనుకుంటారన్నారు. ఆర్టీసీ కార్మికులకు రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి న్యా యం చేయాలని డిమాండ్ చేశారు. ఒక్క జీవోతో వాళ్ల సమస్యలు పరిష్కారం అయ్యేవని.. కానీ ఆర్టీసీ కార్మికులను రేవంత్ రెడ్డి ఇబ్బంది పెడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి.. తెలుగు దినపత్రిక
24 -04-2026

# స్వయం సహాయక సంఘాల సేవలకు సాంకేతిక బలం

**● జిల్లాలో 908 మంది విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ ( వివోఎ) లకు శాంసంగ్ 5జి స్మార్ట్ ఫోన్లు పంపిణీ: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఏప్రిల్ 23:-** గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను మరింత సమర్ధవంతంగా నిర్వహించేందుకు, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ (వివోఎ) లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో డి.ఆర్.డి.ఎ-సెర్ప్ కు సంబంధించిన వివోఎ లకు మొబైల్ ఫోన్స్ ను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతిక సహకారాన్ని బలోపేతం చేసే దిశగా జిల్లాలో విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లకు స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ స్మార్ట్‌ఫోన్లు కీలకంగా ఉపయోగపడతాయ న్నారు. జిల్లాలోని మొత్తం 908 మంది వివోఎ లకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అత్యాధునిక 5+ సదుపాయం కలిగిన శాంసంగ్ స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేయడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ స్మార్ట్‌ఫోన్లు గ్రామీణ మహిళా సంఘాల అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తాయన్నారు. సంఘాల ఆర్థిక లావాదేవీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం సులభతరం అవుతుందన్నారు. ప్రభుత్వ పథకాల సమాచారాన్ని వేగవంతంగా గ్రామీణ ప్రజలకు చేరవేయడంలో స్మార్ట్‌ఫోన్లు కీలకంగా ఉపయోగపడతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామీణాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో సాంకేతికత వినియోగం మరింత విస్తరించాలని, వివోఎలకు ఈ సదుపాయాన్ని సమర్థంగా వినియోగించి సంఘాల పురోగతికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి రమణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**యువతను కాపాడటం అందరి బాధ్యత**

**జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి,ఎస్పీ విక్రాంత్ పాటిల్.**



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఏప్రిల్ 23:-** నషా ముక్త్ భారత్ ద్వారా యువతకు అవగాహన కల్పించి కర్నూలు జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు.నషా ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం పోలీస్ శాఖ ఈగల్ ఆధ్వర్యంలో నగరం లోని రాజ్ విహార్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన వాకథాన్ లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో యువత ఎక్కువగా ఆల్కహాల్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, వీటి కారణంగా అనేక మంది యువకుల భవిష్యత్తు దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. చదువుకుంటున్న ప్రతిభావంతులైన విద్యార్థులు కూడా మాదకద్రవ్యాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్న ఉదాహరణలు మన ముందున్నాయని పేర్కొన్నారు. పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థులకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మత్తు పదార్థాల దుష్ప్రభావాలను వివరించడం జరుగుతోందని తెలిపారు. అదేవిధంగా డ్రగ్స్‌కు బానిసైన వారికి పునరావాసం కల్పించేందుకు డీ-అడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేసి, సైకియాట్రిస్టుల ద్వారా చికిత్స అందిస్తున్నామని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారు ఎవరితో తిరుగుతున్నారు, వారి అలవాట్లు ఎలా ఉన్నాయో గమనిస్తూ ఉండాలని సూచించారు. పిల్లల ప్రవర్తనలో మార్పులు కనిపించినప్పుడు వెంటనే స్పందించి సరైన మార్గంలో నడిపించాలని కోరారు. దేశవ్యాప్తంగా సుమారు 16 కోట్ల మంది మాదకద్రవ్యాలకు బానిసలవుతున్న పరిస్థితి ఆందోళనకరమని పేర్కొన్న కలెక్టర్, ఈ సమస్యను ఎదుర్కొనడం కోసం సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ప్రభుత్వం కూడా పాఠశాల స్థాయిలో యోగా, ధ్యానం, నైతిక విలువలపై అవగాహన కల్పిస్తూ యువతను సరైన దిశలో నడిపించే ప్రయత్నాలు చేస్తున్నదని వివరించారు.మాదకద్రవ్యాల నిర్మూలన ఒక ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాకుండా, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. కర్నూలు జిల్లాను పూర్తిగా మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం, సమాజానికి కూడా తీవ్రమైన హానిని కలిగిస్తుందని తెలిపారు. అవగాహనతోనే ఈ సమస్యకు సమర్థవంతమైన పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు..“నషా ముక్త్ భారత్” లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మత్తు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, ఈగల్ ఎస్సై సుజన్ కుమార్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

# అలసత్వం వహిస్తే సహించేది లేదు... నేర నియంత్రణే లక్ష్యం




**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఏప్రిల్ 23:-** నేర నియంత్రణే లక్ష్యంగా గట్టిగా పని చేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులతో మాట్లాడుతూజిల్లాలో పోలీసు అధికారులు అలసత్వం వహించకుండా గట్టిగా పని చేయాలన్నారు. గట్టిగా పని చేయకపోతే శాఖ పరమైన చర్యలు ఉంటాయన్నారు. ప్రొబేషనరీ ఎస్సైలు ప్రొబేషనరీ పిరియడ్ లో బాగా పని చేయాలన్నారు. డయల్ 112 కాల్స్ పట్ల నిర్లక్ష్యం వహిస్తే పోలీసు ఉద్యోగానికే సమస్యలు వస్తాయన్నారు. డిజిపి ఛీఫ్ ఆఫీస్ నుండి మానిటరింగ్ చేస్తుంటారన్నారు. సిసియస్ పోలీసుల పని తీరు గురించి ఆరా తీశారు. నేర పరిశోధన కు బాగా కృషి చేయాలన్నారు. రాత్రి వేళల్లో గస్తీ తిరిగే పోలీసు బృందాలు మొబైల్ చెక్ డివైస్ పరికరంతో అనుమానితుల వేలి ముద్రలు సేకరించాలన్నారు. రాత్రి గస్తీ లు, విజిబుల్ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలన్నారు. పోలీసు బృందాలుగా ఏర్పడి పకడ్బందీగా తనిఖీలు చేయాలన్నారు.పీజీఆర్ఎస్ పిటిషన్లను నిర్లక్ష్యం చేయకుండా, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని వేగంగా పరిష్కరించాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించి, అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారి పై పిడి యాక్ట్ లు నమోదు చేయాలన్నారు. పోక్సో కేసులలో 60 రోజుల లోపు చార్జ్ షీట్ లు నమోదు చేయాలన్నారు. గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ గారు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు వెంకట్రామయ్య , ఉపేంద్రబాబు, భార్గవి , సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలి.... అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి



**దేవనకొండ మన జనప్రగతి ఏప్రిల్ 23:-** దేవనకొండ మండలంలోఅంగన్వాడీలకు మే నెల మొత్తం సెలవులు ప్రకటించాలని, అంగన్వాడీల వేతనాలు పెంచాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు జ్యోతి, విజయలక్ష్మి, సజీవమ్మ లు డిమాండ్ చేశారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి, సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో దేవనకొండ తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి తాసిల్దార్ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి ల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరారు. అంగన్వాడీలు తమ జీతాల పెంపు కోసం అనేకసార్లుప్రభుత్వానికి విన్నవించిన ఎలాంటి చర్యలు లేవన్నారు. మే నెల మొత్తం అంగన్వాడీలకు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెల్పర్ల ప్రమోషన్స్ కు సంబంధించిన జీవో నెంబర్ 5 ను వెంటనే సవరించాలని తెలిపారు. మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మార్చాలన్న పెండింగ్లో ఉన్న సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. గత బడ్జెట్ సమావేశాల సందర్భంగా అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు నాగలక్ష్మి,శారద, వరలక్ష్మి, లలితాంబ, చిట్టెమ్మ, రుతమ్మ, నిరీక్షణ, ఉరుకుందమ్మ, వనిత, హైమావతి, రాజేశ్వరి, మహేశ్వరి, నీలావతి, శిరీష, వెంకటలక్ష్మి, లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నా భర్తను చంపింది ఎవరో తేల్చండి

**మృతుడు పెద్ద దస్తగిరి భార్య రమణమ్మ డిమాండ్**



**కడప మన జనప్రగతి ఏప్రిల్ 23:-** తన భర్త రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన పెద్ద దస్తగిరిని గోరాతి ఘోరంగా చంపిన వారెవరో తేల్చి వారికి కఠిన శిక్ష విధించి న్యాయం చేయాలని మృతుడు వైసీపీ నేత, రియల్ ఎస్టేట్ వ్యాపారి పెద్ద దస్తగిరి భార్య కలమల్ల రమణమ్మ డిమాండ్ చేశారు. వైసిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తన భర్త పెద్ద దస్తగిరి 30 సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడని, అన్ని పార్టీల నాయకులతో వ్యాపార లావాదేవీలు కలిగి ఉన్నాడని రమణమ్మ పేర్కొన్నారు. ఎవరికి హాని చేయని మనస్తత్వం.. కష్టార్జితంతోనే ఆస్తులు సంపాదించుకున్నాడని పేర్కొన్నారు. స్థలాలు కొనడం, అమ్మడం చేయడమే గాని ఎవరితోనూ ఎటువంటి గొడవలు లేవన్నారు. తన భర్తను కిరాతకంగా ఎవరు చంపారో ఎందుకు చంపారో తెలియదన్నారు. ఇంత దారుణంగా చంపిన వారెవరో తేలాలన్నారు. పోలీసులు హత్య చేసిన వారు ఎవరో తేల్చి కఠినంగా శిక్షించాలన్నారు. తన భర్త హత్య వెనుక మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి పాత్ర ఉందో లేదో తనకు తెలియదని, హత్య వెనుక ఎవరున్నారో తేలాలన్నారు. తమ ఇంట్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆస్తి డాక్యుమెంట్లు, ఇతర పేపర్లను తిరిగి ఇచ్చి నాకు నా బిడ్డలకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఈరోజు ఇస్తాం.. రేపు ఇస్తాం అంటూ పోలీసులు చెబుతూ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు

# మహిళలకు ఎలాంటి సమస్యలున్నా వెంటనే పోలీసులను సంప్రదించాలి



**చిట్వేలి మన జనప్రగతి ఏప్రిల్ 23:-** మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా ధైర్యంగా వెంటనే పోలీసులను సంప్రదించాలని చిట్వేలి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ సూచించారు. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు చిట్వేలి పోలీసులు మండల స్థాయి అధికారులతో కలిసి మహిళల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మహిళలకు ఎలాంటి సమస్య ఎదురైనా చట్టం వారికి రక్షణ కల్పిస్తుందని అన్నారు. కుటుంబం, సామాజిక స్థాయిలో మహిళల భద్రతకు అందరూ బాధ్యత వహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు ద్వారా మహిళలలో ధైర్యం, శ్వీయరక్షణ భావన పెంపొందించడం పోలీసు శాఖ ముఖ్య లక్ష్యం అన్నారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకొని సురక్షితమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. తిరుపతి జిల్లా పోలీసు శాఖ మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చిట్వేలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఉం సల్మా, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వసుంధర దేవి, సురేఖ, ఎస్బి ఏఎస్ఐ మురళీకృష్ణ, డ్వాక్రా సిసి రాజమోహన్, అంగన్వాడి ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీకి బీటెక్ రవి బోరు సహాయం

**లింగాల మన జనప్రగతి ఏప్రిల్ 23:-** మండల పరిధిలోని ఇప్పట్ల గ్రామంలో ఉన్న ఎస్సీ కాలనీలో గత కొన్ని మాసాలుగా త్రాగు నీటి ఎద్దడితో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ విషయాన్ని కాలనీవాసులు టిడిపి పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి గురువారం ఉదయం బోరు బండిని పంపించడం జరిగింది. ఎస్సీ కాలనీలో బోరు వేయడంతో పుష్కలంగా నీరు లభించింది. దీంతో ఎస్సీ కాలనీ వాసుల దాహార్తి తీరనుంది. అడిగిన వెంటనే తమ సమస్యను పరిష్కరించిన బీటెక్ రవికి ఇప్పట్ల ఎస్సీ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ముగిసిన ‘పోషణ్ పక్వాడ’ ఉత్సవాలు

**ఉత్తమ అంగన్వాడీ కేంద్రాలకు బహుమతుల ప్రధానం**

**ఉరవకొండ మన జనప్రగతి ఏప్రిల్ 23:-** ఉరవకొండలో నిర్వహించిన ‘పోషణ్ పక్వాడ’ ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. చిన్నారులు, గర్భిణులు, బాలింతలలో పోషకాహార లోపాన్ని నివారించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ కార్యక్రమాలపై సమీక్ష చేపట్టారు. ఉత్తమ పనితీరు కనబరిచిన అంగన్వాడీ కేంద్రాలు, కార్యకర్తలకు బహుమతులు అందజేశారు. పోషకాహార మార్పులతో పిల్లల ఆరోగ్యంలో వచ్చిన మెరుగుదలలను ప్రదర్శించారు. కార్యక్రమం ముగిసినా పోషణపై అవగాహన కొనసాగించాలని అధికారులు పిలుపునిచ్చారు.

# కడప ఆర్టీసీ బస్టాండ్ జోనల్ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు

**డ్రైవర్స్, కండక్టర్స్ హాజరు పట్టిక పరిశీలన**



**కడప మన జనప్రగతి ఏప్రిల్ 23:-** కడప ఆర్టీసీ బస్టాండ్ ను జోనల్ చైర్మన్ పూల నాగరాజు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకే ఆర్టీసీ ఆర్ఎం గోపాల్ రెడ్డి, డిఎం నిరంజన్ తో కలిసి బస్టాండ్ ను తనిఖీలు చేపట్టారు. డిపో లో కండక్టర్, డ్రైవర్ ల డ్యూటీ చార్ట్ ను పరిశీలించి వారికి తగిన సూచనలు చేశారు. బ్రీతింగ్ అనలైజ్ చేయడాన్ని గమనించారు. కండక్టర్ లు తక్కువగా ఉండటంపై కొంత అసహనం వ్యక్తం చేశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరము ఆయన చాంబర్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. కడప జోన్ కు కొత్త ఆర్టీసీ బస్సులు త్వరలో వస్తాయని పేర్కొన్నారు. చాలా బస్సులు జీవితకాలం పూర్తి చేసుకున్నాయని తెలిపారు. డ్రైవర్, కండక్టర్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని చెప్పారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ప్రయాణికుల సంఖ్య పెరిగిందని పేర్కొన్నారు. నూతనంగా వచ్చే బస్సుల్లో కూడా మహిళలకు ఉచిత ప్రయాణం ఉంటుందని తెలిపారు. కొత్త బస్సులు వచ్చిన తర్వాత రద్దీ కొంతవరకు తగ్గే అవకాశం ఉందని చెప్పారు. హయ్యర్ బస్సుల యాజమాన్యాలతో మాట్లాడుతూఉన్నామని పేర్కొన్నారు. ఖాళీ స్థలాలను కమర్షియల్ వినియోగానికి టెండర్లు పిలుస్తామని తెలిపారు. సమావేశంలో ఆర్ఎం గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# సెన్సస్2027 పై కేజీబీవీ విద్యార్థుల్లో అవగాహన

**బొమ్మనహాల్ మన జనప్రగతి ఏప్రిల్ 23:-**జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు నిర్వహిస్తున్న సెన్సస్2027 ఇళ్ల గణన కార్యక్రమం సందర్భంగా బొమ్మనహాల్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఎస్సే రైటింగ్,క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగిందని కలశాల ప్రిన్సిపాల్ కమలమ్మ తెలిపారు,ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు వారి తల్లిదండ్రుల చేతుల మీదుగా మొదటి,రెండవ, మూడవ బహుమతులు అందజేశారు,ఈ కార్యక్రమానికి మండల విద్యా అధికారులు వీరన్న,మల్లికార్జున, ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు మెడల్స్ అందజేసి అభినందించారు.అదేవిదంగా మండల తహశీల్దార్ మునివేలు ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ రఘు,జనగణన అధికారులు ఎనుమేటర్లు,సూపర్వైజర్, పాఠశాలను సందర్శించి సెన్సస్ ఆఫ్ ఇండియా కార్యక్రమంపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కమలమ్మ ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఏప్రిల్ 23:-** ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కార దిశగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, కొత్త పింఛన్ల కోసం ఎదురుచూ స్తున్న వారికి త్వరలోనే ప్రభుత్వం ఆ ప్రక్రియను పూర్తి చేసి అర్హులకు న్యాయం చేస్తుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొండయ్య, తెదేపా రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్ పాల్గొన్నారు.

## శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాల, వేడుకలు



**మదనపల్లి మన జనప్రగతి ఏప్రిల్ 23:-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు అన్నమయ్య జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను, ఘనంగా నిర్వహించడమైనది, ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారిత అధికారి పి తేజేస్విని అధ్యక్షతన, రాజంపేట పార్లమెంట్ సగర సాధికారిత కన్వీనర్ తాళ్ళపాక వేణుగోపాల్, సగర సంఘం సభ్యలు కిరణ్ కుమార్ , ఉమ్మడి జిల్లా సగర సంఘం అధ్యక్షులు కట్ట గంగులప్ప, సోషల్ మీడియా కన్వీనర్ కట్ట హరినాథ్, అసెంబ్లీ సాధికారిత మెంబెర్ యం. లక్ష్మీనారాయణ, చెన్న కేశవులు, సగర సంఘం సభ్యలు, ఆదినారాయణ, సగర సంఘ సభ్యలు బి.సి. సంఘ నాయకులు శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలలో పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు అధికారులు పాల్గొన్నారు

## ఉప్పరపల్లెలో ప్రభుత్వ భూమి ఆక్రమణల తొలగింపు

### రూ. 20 లక్షల విలువైన స్థలం స్వాధీనం



**సిద్ధవటం మన జనప్రగతి ఏప్రిల్ 23:-** మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణలపై రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం మోపారు. సర్వే నంబర్ 937/1అ పరిధిలోని సుమారు రూ. 20 లక్షల విలువైన 20 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను బుధవారం అధికారులు కూల్చివేశారు. తహశీల్దార్ ఆకుల తిరుమల బాబు ఆదేశాల మేరకు ఎస్ఐ హారిక, రెవెన్యూ మరియు పోలీస్ సిబ్బంది సమక్షంలో జెసిబి సహాయంతో ఈ అక్రమ కట్టడాలను పూర్తిగా తొలగించారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.

## పరిశుభ్రతపై ప్రభుత్వ ఐవీఆర్ఎస్ సర్వే.. ప్రజలు స్పందించాలి

**సిద్ధవటం మన జనప్రగతి ఏప్రిల్ 23:-** మండలంలోని ఖాజీపల్లి గ్రామంలో గురువారం పారిశుద్ధ్యం మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ, గ్రామంలో గ్రీన్ అంబాసిడర్ల ద్వారా జరుగుతున్న చెత్త సేకరణపై ప్రభుత్వం IVRS కాల్స్ ద్వారా ప్రజాభిప్రాయం సేకరిస్తోందని తెలిపారు. ప్రజలందరూ తమ మొబైల్స్‌కు వచ్చే కాల్స్‌కు '1' నొక్కి సానుకూలంగా స్పందించాలని కోరారు. అదేవిధంగా, ఉపాధి హామీ కూలీలకు రావాల్సిన బకాయిలు మంజూరయ్యాయని, త్వరలోనే వారి ఖాతాల్లో జమ అవుతాయని ఆయన వెల్లడించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలు మంచినీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ వేణు, ఫీల్డ్ అసిస్టెంట్లు సుబ్బమ్మ, రమణ మరియు కూలీలు పాల్గొన్నారు.

## జలదార కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టండి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప మన జనప్రగతి ఏప్రిల్ 23:-** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జలదార కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.గురువారం రాష్ట్ర సచివాలయం నుండి జలాధార అమలు, 22ఏ, రీసర్వే, పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, డిజిటల్ రెవెన్యూ రిజిస్ట్రీ, స్వచ్ఛభారత్ మిషన్, స్వచ్ఛ సర్వేక్షన్,తదితర అంశాలపై.. రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖల కార్యదర్శులు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ డా. నిధి మీనా, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జలదార కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఎటువంటి లోపాలు లేకుండా డ్వామా, జల వనరుల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని స్పష్టం చేశారు.కార్యక్రమ నిర్వహణలో మండల, గ్రామ స్థాయి అధికారులు నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళికను తూచా తప్పకుండా అమలు చేయాలని సూచిస్తూ, బాధ్యతాయుతమైన పనితీరును కనబరచాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఇంచార్జి డిఆర్వో.వెంకటపతి, సీపీవో హజరతయ్య, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ అబ్దుస్ సమీ, డ్వామా పీడి అదిశేషారెడ్డి, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ ఏడుకొండలు,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధృడ సంకల్పం, అచంచల భక్తి, నిస్వార్థ త్యాగం ఈ మూడు గుణాల సమ్మేళనం మహర్షి భగీరథ జీవితం: జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్



**కడప మన జనప్రగతి ఏప్రిల్ 23:-** ధృడ సంకల్పం, అచంచల భక్తి, నిస్వార్థ త్యాగం ఈ మూడు గుణాల సమ్మేళనం మహర్షి భగీరథ జీవితమని కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ కొనియాడారు. మహర్షి భగీరథ జయంతి సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల సందర్భంగా జిల్లా ఎస్.పీ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ మహర్షి భగీరథుని జయంతి సందర్భంగా అయన మహనీయ జీవితాన్ని స్మరించుకోవడం ప్రతి భారతీయేయుడి ధర్మంగా భావించాలన్నారు. భగీరథుడు ఇక్ష్వాకుల వంశానికి చెందిన ప్రతిష్టాత్మకమైన రాజు అని, అయన పూర్వీకులు ఒక శాపం వల్ల భస్మమైపోయారని పురాణాలు చెబుతాయని ఎస్.పీ వివరించారు. వారి ఆత్మలకు శాంతి కలగాలంటే గంగా నది జలాలు వారి భస్మంపై ప్రవహించాలని, ఈ లక్ష్యాన్ని సాధించేందుకు భగీరథుడు కఠోర తపస్సు ఆచరించి ముందుగా బ్రహ్మదేవుని ప్రసన్నం చేసుకున్నాడన్నారు. బ్రహ్మ గంగను భూమికి పంపేందుకు అంగీకరించినప్పటికీ, గంగ ప్రవాహం భూమిని తట్టుకోలేనంత బలంగా ఉంటుందని హెచ్చరించాడు. దీంతో భగీరథుడు మరింత తపస్సు చేసి పరమశివుడిని ప్రసన్నం చేసుకుని శివుడు గంగను తన జటాలలో ఆపి, ప్రవాహాన్ని నియంత్రించి భూమిపైకి విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ విధంగా గంగ భూమిపై ప్రవహించడం ప్రారంభమైంది. భగీరథుని కృషి వల్ల గంగకు 'భగీరథి' అనే పేరు కూడా వచ్చిందని ఎస్.పీ వివరించారు. గంగ భూమిపై ప్రవహిస్తూ భగీరథుడు చూపిన మార్గాన్ని అనుసరించి, చివరికి ఆయన పూర్వీకుల భస్మం ఉన్న ప్రదేశానికి చేరి వారికి మోక్షాన్ని ప్రసాదించింది. ఈ ఘనత భగీరథుని అపారమైన పట్టుదల, భక్తి, మరియు త్యాగానికి నిదర్శనమన్నారు. అందుకే ఏదైనా మహత్తరమైన కార్యాన్ని సాధించేందుకు చేసిన కఠోర ప్రయత్నాన్ని ఇప్పటికీ 'భగీరథ ప్రయత్నం' అని పిలుస్తారు. భగీరథుని జీవితం మనకు ఎన్నో విలువైన పాఠాలను నేర్పుతుంది. ముఖ్యంగా లక్ష్యం సాధించాలంటే పట్టుదల, సహనం, కృషి అవసరమని ఇది స్పష్టంగా తెలియచేస్తుందన్నారు. భగీరథుని జయంతి సందర్భంగా మనం ఆయనను స్మరించుకోవడమే కాకుండా, ఆయన ఆలోచనలను, గుణాలను మన జీవితంలో ఆచరణలో పెట్టాలి. సమాజానికి మేలు చేసే పనుల్లో పాల్గొనాలని సూచించారు. మన కర్తవ్యాలను నిబద్ధతతో నిర్వహిస్తూ, భగీరథుడి వంటి సంకల్పబలం కలిగి ఉండాలి. మహర్షి భగీరథుడు ధైర్యం, భక్తి, సంకల్పానికి ప్రతీక. ఆయన జయంతి మనకు స్ఫూర్తి నిచ్చే సందర్భమని, మహనీయుడు చూపిన మార్గంలో నడుస్తూ సమాజానికి ఉపయోగపడే విధంగా మన జీవితాన్ని నిర్మించుకోవడం నిజమైన నివాళి అవుతుందని జిల్లా ఎస్.పీ పేర్కొన్నారు.అడిషనల్ ఎస్.పి(అడ్మిన్) కె. ప్రకాష్ బాబు ఏ.ఆర్ అడిషనల్ ఎస్.పి బి.రమణయ్య , ఏ.ఆర్ డి.ఎస్.పి పి.నాగేశ్వర రావు, ఆర్.ఐ లు, ఆర్.ఎస్.ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జేఎన్టీయూఏ ఇంజినీరింగ్ కళాశాల, పులివెందులలో రక్తదాన శిబిరం విజయవంతం

**పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 23:-** జేఎన్టీయూఏ ఇంజినీరింగ్ కళాశాల, పులివెందులలో గురువారం రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. డి. విష్ణు వర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ. కె. శేష మహేశ్వరమ్మ, రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కళ్యాణ్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు గారు సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, రక్తదానం అత్యంత గొప్ప సేవగా భావించబడుతుందని, విద్యార్థులు సమాజ సేవలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, యువతలో సేవా భావాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని తెలిపారు.ఈ శిబిరంలో విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వైద్య నిపుణుల పర్యవేక్షణలో సురక్షితంగా రక్త సేకరణ చేపట్టబడింది. శిబిరం విజయవంతానికి ఎన్ఎస్ఎస్ యూనిట్-2 వాలంటీర్లు ముఖ్యమైన పాత్ర పోషించారు.కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో సేకరించిన రక్తాన్ని అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వారికి అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## 'పల్లె నిద్ర' తో ప్రజలకు మరింత చేరువగా పోలీసులు



**మైలవరం మన జనప్రగతి ఏప్రిల్ 23:-**కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పోలీసు అధికారుల పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు మైలవరం పరిధిలోని పొన్నం పల్లె గ్రామంలో 'పల్లె నిద్ర' కార్యక్రమం లో పాల్గొన్న మైలవరం ఎస్.ఐ డా. శ్యాం సుందర్ రెడ్డి, సిబ్బందిమైలవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని పొన్నంపల్లె గ్రామంలో మైలవరం ఎస్.ఐ డా. శ్యాం సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామస్థులతో సమావేశం నిర్వహించి.. వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో చాలామంది వ్యక్తులు సైబర్ మోసాలకు గురవుతున్నారని, నేరాలు జరుగుతున్న తీరును ప్రజలకు వివరించి, అప్రమత్తంగా ఉండాలని కోరారు. అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకొని కొంతమంది సైబర్ నేరగాళ్ళు వాట్సాప్ కాల్స్ చేసి తమను డిజిటల్ అరెస్టు చేస్తున్నామని, ఇంటి నుండి బయటకు వెళ్ళ వద్దని, మాదక ద్రవ్యాల కేసులో ఇరుక్కున్నారని, ఆధార్ కార్డును దుర్వినియోగం చేసారని, మీ పిల్లలపై డ్రగ్స్ కేసు నమోదయ్యిందని, సిబిఐ లేదా ఎన్ఫోర్స్మెంట్ లేదా సిఐడి లేదా కోర్టు నుండి అధికారులుగా పరిచయం చేసుకొని, బెదిరింపులకు పాల్పడుతుంటారని, చివరకు సహాయం చేస్తున్నట్లుగా నమ్మబలికి, అమాయకుల నుండి డబ్బులను కొల్లగొడుతున్నారన్నారు. ఇటువంటి నేరగాళ్ళ చెప్పే మాయమాటలు నమ్మవద్దని, ఎవరైనా ఈ తరహాలో ఫోన్ కాల్ వస్తే సమాచారాన్ని డయల్ 112 లేదా 1930కు అందించాలని మైలవరం ఎస్.ఐ డా. శ్యాం సుందర్ రెడ్డి సూచించారు.పిల్లలను బాగా చదివించుకోవాలని, ఉత్తమ మార్గంలో నడిపి, ఉన్నత స్థానాలకు చేరుకొనే విధంగా చూడాలన్నారు. చదువుకొనే సమయంలో మద్యం, డ్రగ్స్, గంజాయి వంటి చెడు వ్యసనాలకు అలవాటుపడకుండా ఒక కంట కనిపెట్టాలన్నారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. చిన్నచిన్న విషయాలకు ఆవేశాలకు లోనుకాకుండా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నీరు కలుషితం కాకుండా పాడైన బోర్లు తొలగించండి: ఇంచార్జి కమిషనర్ శారదా దేవి



**తిరుపతి మన జనప్రగతి ఏప్రిల్ 23:-** మరమ్మత్తులకు గురైన బోర్లలోని కలుషిత నీరు తాగడం వలన రోగాలు వచ్చే ప్రమాదం ఉందని, వాటిని తొలగించాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం నగరంలోని 39, 41 వార్డులు చెన్నారెడ్డి కాలనీ, అంబేద్కర్ కాలనీ లో ఇంజినీరింగ్, హెల్త్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలసి ఇంచార్జి కమిషనర్ పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. మురుగునీటి కాలువలు, రోడ్డు సరిగా లేవని, త్రాగునీరు సరిగా రావడం లేదని, పాడైపోయిన బోర్లను తీసివేయాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పాడైన బోర్లను మరమ్మతులు చేసినా నీటి కలుషితం వలన రోగాలు వస్తాయని, వాటిని తొలగించాలని అధికారులకు సూచించారు. త్రాగునీరు ప్రజలకు సరిపడేన్ని, ఒక నిర్ధిష్ట సమయంలో సరఫరా చేయాలని తెలిపారు. కాలువలు, రోడ్లు పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని హెల్త్ అధికారులను ఆదేశించారు. ఇంచార్జి కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ వెంకట ప్రసాద్, ఏసిపి మూర్తి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సుమతి, ఆర్.ఐ.నరేష్ తదితరులు ఉన్నారు.

## వేశాలమ్మ ఆలయ అభివృద్ధికి సహకరించండి

### టీటీడీ ఈవోను కలిసిన ఆలయ చైర్మన్, సభ్యులు



**తిరుపతి మన జనప్రగతి ఏప్రిల్ 23:-** తిరుపతి లోని వేశాలమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని, తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో రవిచంద్ర ను వేశాలమ్మ ఆలయ చైర్మన్ జగదీష్ రెడ్డి, పాలక మండలి సభ్యులు కలసి విన్నవించారు. గురువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ ల నేతృత్వంలో ఆలయ పాలకమండలి చైర్మన్ జగదీశ్ రెడ్డి లు టిటిడి ఈవో రవిచంద్ర ను కలిసి ఆలయ ప్రాశస్త్యం, విశిష్టత తెలియజేశారు. ఆలయం శిథిలావస్థ దశకు చేరుకుందని, ఆలయాన్ని పునర్నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన నిధులను టీటీడీ ద్వారా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆలయ కుంభాభిషేకంతో పాటు గాలిగోపురం, ఆలయం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు చెప్పటాల్సి ఉందని చైర్మన్ జగదీష్ రెడ్డి టీటీడీ ఈవో కు వివరించారు. అందుకు ఈవో సానుకూలంగా స్పందించి వచ్చే టీటీడీ పాలకమండలి సమావేశంలో ఈ సబ్జెక్టును పెట్టి నిధులు మంజూరు చేసేలా చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. ఈవో ను కలిసిన వారిలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు, కృష్ణ యాదవ్, చిత్రపు హనుమంతు రావు, శ్రీనివాసులు ఉన్నారు. **స్థానిక ఆలయాల అభివృద్ధికి టీటీడీ నిధులు ఇవ్వాలి... డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం** తిరుపతి నగర పరిసర ప్రాంతాలలో ఉన్న ఆలయాల అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు మంజూరు చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం టిటిడి ఈవో ముద్దాడ రవిచంద్ర ను కలసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ టీటీడీ నిధులతో ఆలయాల అభివృద్ధి చేస్తే దీప, ధూప నైవేద్యాలకు ఎటువంటి కొరత ఉండదని, భక్తులకు మెరుగైన సేవలు అందించవచ్చునని చెప్పారు. ఆలయాల కు పండుగలకు శుభదినాలకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఎంతో అనువుగా ఉంటుందని దీనివల్ల భక్తుల సంఖ్య రోజురోజుకు పెరిగే అవకాశం ఉందని చెప్పారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
24 -04-2026

## కృషి, క్రమశిక్షణతో విజయం ఖాయం: ప్రిన్సిపాల్ పాలెం గురుమూర్తి రెడ్డి పిలుపు



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఏప్రిల్ 23:-**పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష (పాలీసెట్2026) ఉచిత శిక్షణ కార్యక్రమం ముగింపు వేడుక గురువారం ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా జరిగింది. పాలిటెక్నిక్ విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఉచిత శిక్షణ పొందిన సుమారు 3వందల మంది విద్యార్థులకు గ్రాండ్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్ష ద్వారా విద్యార్థుల ప్రతిభను అంచనా వేయడంతో పాటు పోటీ పరీక్షలకు మరింత సిద్ధం అయ్యేలా ప్రోత్సహించారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు ప్రదానం చేశారు. ఆర్. రత్న కుమారి (93/120) మొదటి బహుమతిగా రూ.2,000, ఎస్.ఆర్.ఎస్. కుశల్ సాత్విక్ రెడ్డి (92/120) ద్వితీయ బహుమతిగా రూ.1,000, ఎస్. సుహానా (91/120) తృతీయ బహుమతిగా రూ.500 అందుకున్నారు. ఈ బహుమతులను అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పాలెం గురుమూర్తి రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి ఉచిత శిక్షణ కార్యక్రమాలు గ్రామీణ మరియు పేద వర్గాల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. పాలీసెట్2026 పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు సమాన అవకాశాలు కల్పించడం తమ లక్ష్యమని తెలిపారు. క్రమశిక్షణ, కృషి, ఆత్మవిశ్వాసం ఉంటే విజయాన్ని సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు వీరభద్రారెడ్డి(ఈ.సి.ఈ), శీను బాబు(జనరల్), విజయకుమార్(సి.ఎస్.ఈ ), మంజునాథ్(ఎలక్ట్రికల్), సుబ్రహ్మణ్యం(మెకానికల్), శిక్షణ పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ప్రేమ కుమార్



**కోకట్పల్లి మన జనప్రగతి ఏప్రిల్ 23:-**జనసేన పార్టీ ఛైర్మన్ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తండ్రి, మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు పరమపదించారనే దుఃఖ వార్త తెలిసిన వెంటనే, జనసేన నాయకులు జూబ్లీ హిల్స్ లోని వారి నివాసానికి చేరుకుని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ , మల్కాజ్‌గిరి కార్పొరేషన్ కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ , జనసేన నాయకులు కొల్లా శంకర్ , పోలేబోయిన శ్రీనివాస్ కలిసి మనోహర్ ని పరామర్శించి, మనోధైర్యం చెప్పి, సానుభూతి వ్యక్తం చేరారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, వారి కుటుంబానికి ఈ లోటు తీరనిదని, కానీ భాస్కర్ రావు సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి భాస్కర్ రావు రాష్ట్ర రాజకీయాలలో విశిష్టమైన స్థానం సంపాదించారని, ప్రజాసేవలో ఆయన చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శమని కొనియాడారు. ఆయన మరణం రాష్ట్రానికి పెద్ద లోటు అని అభిప్రాయపడి, ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు అందరూ కలసి భాస్కర్ రావు పార్దీవ దేహానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు.

## రైతులను తప్పుదోవ పట్టించడమే లక్ష్యమా..?

- అవినాష్ రెడ్డికి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదు
- పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఏప్రిల్ 23:-** పులివెందుల రైతుల సమస్యలపై కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలపై తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) తీవ్రస్థాయిలో విరుచు కుపడ్డారు. రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ 2019-24 మధ్య వైసిపి అధికారంలో ఉన్నప్పుడు పులివెందుల ప్రాంతానికి అదనంగా ఒక్క ఎకరాకైనా సాగునీరు ఇచ్చారా? అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు బకాయిలు పెట్టారనే వంకతో రైతులకు డ్రిప్ మెటీరియల్ కూడా ఇవ్వకుండా అన్యాయం చేసింది అవినాష్ రెడ్డి కాదా అని నిలదీశారు. మీరు ఎంపీగా ఉండి కూడా పులివెందులకు మంజూరైన ఇప్పట్ల (2), మబ్బుచింతలపల్లె (3) మోటార్లను ఉప్పలూరు,కలుసపాడు ప్రాంతాలకు తరలించారు కాదా మీ నియోజకవర్గానికి అన్యాయం జరుగుతుంటే ఎంపీగా ఏం చేశారు అని ప్రశ్నించారు. ఎంపీ అవినాష్ రెడ్డికి ముందుచూపు లేకపోవడం వల్లే 2022లో రూ. 1.70 కోట్లుగా ఉన్న మెయింటెనెన్స్ అంచనా వ్యయం నేడు రూ. 4 కోట్లకు చేరిందని విమర్శించారు. సాంకేతిక సమస్యలపై స్పష్టతపులివెందుల స్కీమ్స్‌లో అన్ని మోటార్లను ఒకేసారి నడపడం వల్ల విద్యుత్ లోటు,మోటార్లు కాలిపోయే ప్రమాదం ఉంటుందని అందుకే అధికారులు ప్రాధాన్యత క్రమంలో నీటిని విడుదల చేస్తున్నారని వివరించారు. రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఈ సమస్యను వాడుకోవడం సరికాదని హితవు పలికారు. షర్మిలమ్మ చెప్పినట్లు గొడ్డలితో రక్తం పారించినట్లు కాకుండా,మీ అక్రమ సంపాదనలో ఆ నాలుగు కోట్లు ఖర్చు పెట్టి నీళ్లు పారించండి మేము మనస్ఫూర్తిగా అభినందిస్తాం అని ఎద్దేవా చేశారు. గతంలో అంకాలమ్మ గూడూరు రైతుల కోసం తాను సొంతంగా 15 లక్షలు ఖర్చు చేశానని మంచి పనులకు తెలుగుదేశం అడ్డుపడదని స్పష్టం చేశారు. లింగాల మండలంలోని కొమ్మనూతల,తాతిరెడ్డిపల్లె, మురారి చింతల తదితర ప్రాంతాల రైతులకు ఒక వారంలోగా నీటి సమస్యను పరిష్కరించి సాగునీరు అందిస్తామని బీటెక్ రవి భరోసా ఇచ్చారు. అనంతరం భూమయ్యగారిపల్లి ప్రాంత సమస్యలపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.

## తుది దశకు చేరుకున్న ఎస్వీ మ్యూజియం ఆధునీకరణ పనులు

- బ్రహ్మోత్సవాల్లో సీఎం చేతులమీదుగా ప్రారంభించేందుకు సన్నాహాలు
- టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి



**తిరుమల మన జనప్రగతి ఏప్రిల్ 23:-** తిరుమలలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సంస్థ సౌజన్యంతో జరుగుతున్న శ్రీవేంకటేశ్వర మ్యూజియం ఆధునీకరణ పనులు తుది దశకు చేరుకున్నాయని టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన మ్యూజియం ఆధునీకరణ పనుల పురోగతిని అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా మ్యూజియం ప్రారంభించేందుకు వీలుగా నిర్మాణ పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేసేలా ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. సుమారు 1.25 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న మ్యూజియంలో దాదాపు లక్ష చదరపు అడుగుల మేర పనులు పూర్తయ్యాయని, మొత్తం 14 గ్యాలరీలను అత్యాధునిక సాంకేతికతతో భక్తులకు ప్రత్యేక అనుభూతి కలిగేలా తీర్చిదిద్దినట్లు తెలిపారు. తిరుమల క్షేత్ర వైభవం, ఆలయ చారిత్రక నేపథ్యం, శాసనాలు, అన్నమాచార్య గ్యాలరీ, పల్లవులు, చోళులు, విజయనగర రాజులు వంటి వివిధ రాజవంశీయులకు శ్రీవారితో ఉన్న అనుబంధాన్ని గ్యాలరీలలో ప్రదర్శిస్తున్నట్లు వెల్లడించారు. మ్యూజియాన్ని దీర్ఘకాలిక సుస్థిరతతో ప్రొఫెషనల్ ఏజెన్సీ ద్వారా నిర్వహించడంపై కూడా చర్చించామని, భక్తులకు మెరుగైన అనుభవం కల్పించేలా ప్రవేశ, నిష్క్రమణ సదుపాయాలు, క్యాఫెటీరియా, సావనీర్ షాప్ వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు చెప్పారు. భక్తుల తిరుమల యాత్రకు ఆధ్యాత్మికతతో పాటు చారిత్రక అనుభూతి కలిగించేలా ఈ మ్యూజియాన్ని స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మ్యూజియంగా అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మ్యూజియం ఆఫీసర్ (ఎఫ్ఏసీ) సోమన్నారాయణ, ఇతర అధికారులు, టీసీఎస్ ప్రతానిధులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చుతో రిపేర్ చేస్తామన్నా పర్మిషన్ లేదనడం చిల్లర రాజకీయం

- పులివెందుల ఎత్తిపోతల పథకాలపై అవినాష్ రెడ్డి అల్టిమేటం
- గురువారం లోపు మోటర్లు ఆడాల్సిందే: ఎంపీ అవినాష్ రెడ్డి





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఏప్రిల్ 23:-** నియోజకవర్గంలోని ఎత్తిపోతల పథకాల నిర్వహణలో కూటమి ప్రభుత్వ వైఫల్యంపై ఎంపీ అవినాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీ అవినాష్ రెడ్డి,సతీష్ కుమార్ రెడ్డి రైతులతో కలిసి నీటిపారుదల శాఖ అధికారులను కలిశారు. లింగాల,వేముల మండలాల్లో ఎత్తిపోతల పథకాలు అధ్వానంగాఉన్నాయని,నిర్వహణ లోపం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. సీబీఆర్ రిజర్వాయర్‌లో 10 టీఎంసీ ల నీరు ఉన్నప్పటికీ,మోటర్ల రిపేర్లు చేయించకపోవడం వల్ల పంటలకు నీరు అందడం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మేము సొంత ఖర్చుతో రిపేర్ చేస్తామన్నా పర్మిషన్ లేదనడం చిల్లర రాజకీయం అని ఎంపీ విమర్శించారు. రైతుల విషయంలో మానవత్వంతో ఆలోచించాలని కోరారు. వెలిదండ్ల కెనాల్,కుంట మరియు తాతిరెడ్డిపల్లె వద్ద మోటర్లను వచ్చే గురువారం లోపు పని చేసేలా చూడాలని,లేనిపక్షంలో మే 1న రైతులతో కలిసి భారీ ఎత్తున ఆందోళన చేస్తామని అధికారులకు అల్టిమేటం జారీ చేశారు. కూటమి ప్రభుత్వం నియోజకవర్గంలో రాజకీయాలు పక్కన పెట్టి,రైతులకు తక్షణమే నీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్సీపీ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల వేముల మండల నాయకులు మరియు రైతులు భారీగా పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు ఘన సన్మానం

### పులివెందుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేడుక



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఏప్రిల్ 23:-**పులివెందుల పట్టణంలోనివై.ఎస్.వి.ఆర్.ఎం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ (ఐపిఈ మార్చ్ 2026) పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించే కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా స్థాయిలో ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించిన వారితో పాటు, తరగతి వారీగా అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులను ఈ సందర్భంగా గౌరవించారు. ఈ కార్యక్రమానికి కడప జిల్లా వృత్తి విద్యాధికారి టి.ఎస్.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా విచ్చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థుల విజయానికి కృషి చేసిన అధ్యాపకులను కూడా ఆయన అభినందించారు. జిల్లా స్థాయిలో టాప్ మార్కులు సాధించిన ా.హలీమా సాదియా యం.ప్రసన్న, వై శైలజ, ా.చైతన్య ఆర్.సునీత, సి రెడ్డి మందన అనే ఆరుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 10,000 చొప్పున మొత్తం రూ. 60,000/- నగదు బహుమతిని అందించారు. తరగతి వారీగా ప్రతిభ చూపిన మిగిలిన ఐదుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 15,000 చొప్పున మొత్తం రూ. 75,000/- నగదు పురస్కారాలను డివిఈఓ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో రాణించడం గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులందరూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. కళాశాల అధ్యాపకులు ఎస్.సి.ఓబయ్య, వై.నాగేంద్రమ్మ,ఎ.సుధాకర్ రెడ్డి,పి.శ్రీదేవి,వై.రామచంద్రారెడ్డి,ఎం.బాలకృష్ణయ్య, ఎం.రామసుబ్బయ్య, టీ.రామయ్య, జి.సత్యవతి, సి.సరళాలమ్మ, కే.జయశ్రీ,ఆర్.సునీత మరియు గెస్ట్ లెక్చరర్ కే.విద్యావతి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా జగన్‌ను కలిసిన ఒంటిమిట్ట అర్చకులు

- టీటీడీ షోకాజ్ నోటీసులు జారీ



**ఒంటిమిట్ట మన జనప్రగతి ఏప్రిల్ 23:-** కడప జిల్లా ఒంటిమిట్ట కోదండ రామాలయానికి చెందిన ముగ్గురు అర్చకులు చిక్కుల్లో పడ్డారు. ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా మాజీ సీఎం, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలవడం వివాదాస్పదమైంది. పులివెందుల వెళ్లిన అర్చకులు ఎ.శ్రావణ్‌కుమార్, వీణా మనోజ్‌కుమార్, కె.పార్థసారథి.. జగన్‌కు వేద ఆశీర్వచనం పలకడమే కాకుండా, స్వామివారి శేష వస్త్రం, తోమాల, ముత్యాల తలంబ్రాలను అందజేశారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన టీటీడీ ఉప కార్యనిర్వహణాధికారి ఎ.ప్రశాంతి.. నిబంధనల ఉల్లంఘన కింద వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ వ్యవహారంపై రెండు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని అర్చకులను ఆదేశించారు.

## ఖాజీపల్లెలో అక్రమ నీటి కనెక్షన్లపై ఉక్కుపాదం


### - తొలగిస్తామని అధికారుల హెచ్చరిక



**సిద్దవటం మన జనప్రగతి ఏప్రిల్ 23:-** మండలంలోని టక్కోలి గ్రామపంచాయతీ ఖాజీపల్లెలో త్రాగునీటి పైపులను కట్ చేసి, అక్రమంగా పొలాలకు కనెక్షన్లు తీసుకున్న వారిపై చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. గురువారం గ్రామంలో పర్యటించిన సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంచినీటిని వృధా చేయకుండా అవసరానికే వాడాలని సూచించారు. స్పెషల్ ఆఫీసర్ సహకారంతో దెబ్బతిన్న పైపులను గుర్తించి మరమ్మ త్తులు చేస్తామని, అక్రమ కనెక్షన్లపై విచారణ జరిపి నోటీసులు జారీ చేయడంతో పాటు వాటిని వెంటనే తొలగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేత నిమ్మకాయల జగన్ మోహన్ రెడ్డి మరియు ఇతరులు పాల్గొన్నారు.

## వక్తృత్వ, వ్యాసరచన, డ్రాయింగ్,పోటీల్లో విద్యార్థులకు, మెడల్స్ పంపిణి

### - ఎంఈఓ రెడ్డి భాషా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మూడే శ్రీను నాయక్




**కె.వి పల్లి మన జనప్రగతి ఏప్రిల్ 23:-** సెన్సెస్ 2027 సంబంధించి కె.వి పల్లె ఆదర్శ పాఠశాలలో 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన మరియు డ్రాయింగ్ విభాగ పోటీల్లో పాల్గొని మొదటి, ద్వితీయ,తృతీయ స్థానాలు పొందినటువంటి విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి రెడ్డి భాషా, ప్రిన్సిపాల్ శీను నాయక్,చైర్మన్ రెడ్డి భాషా మరియు ఇన్చార్జి ప్రిన్సిపల్ చెన్నూరు బాలాజీ మెడల్స్ ప్రధానం చేశారు. ఇందులో భాగంగా మండల విద్యాశాఖ అధికారి రెడ్డి భాషా మాట్లాడుతూ జనాభా లెక్కల మీద ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని,ప్రతి ఒక్కరు దీనిలో పాల్గొనాలని,స్వీయ జనగణన అందరూ చేసుకోవాలని, సెన్సెస్ 2027 విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకులు చప్పిడి మహేష్ నాయుడు

**సుండుపల్లె మన జనప్రగతి ఏప్రిల్ 23 :-** సుండుపల్లి మండలం మాచి రెడ్డి గారి పల్లి గ్రామపంచాయతీ బండి వాండ్ల పల్లి నందు సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకులు చప్పిడి మహేష్ నాయుడు అనంతరం సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకుల తో ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బుక్కేరెడ్డి నాయక్, ఎల్లయ్య, బాబు, డీలర్ సుబ్బరాయుడు, సదాశివ, సురేష్, జయరాం నాయక్, ఆనంద నాయక్, మల్లికార్జున నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మన
# జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
24 -04-2026

## కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి



**దేవనకొండ మన జనప్రగతి ఏప్రిల్ 23 :-** దేవనకొండ మండలంలో కౌలు రైతులకు వెంటనే ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా రైతాంగానికి ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు కౌలు రైతులకు అమలు చేయాలని కౌలు రైతు సంఘం మండల నాయకులు యూసుఫ్ బాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపుతోందని కౌలు రైతును ఆదుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులు గుర్తింపు కార్డు ద్వారా వివిధ సంక్షేమ పథకాల అర్హులు అవుతారని కావున గుర్తింపు కార్డులు వెంటనే అర్హులైన వారందరికీ ఇవ్వాలని ఆయ న డిమాండ్ చేశారు అన్నదాత సుఖీభవ ,పంట నష్ట పరిహారం, బ్యాంకుల్లో రుణాలు పంటల బీమా తదితర సంక్షేమ పథకాలు కౌలు రైతులకు అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు పార్థివదేహానికి అతికారి క్రిష్ణ నివాళి



**సిద్దవటం మన జనప్రగతి ఏప్రిల్ 23:-** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నాదెండ్ల భాస్కరరావు గారి పార్థివదేహానికి జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని భాస్కరరావు గారి నివాసానికి చేరుకున్న ఆయన, పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జనసేన పీఏసీ చైర్మన్, ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని కలిసి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సిద్ధవటం మండలానికి చెందిన పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## బాదం ల్యాబ్ అభివృద్ధికి రెండు లక్షల రూపాయిల విరాళం



**కాకినాడ మన జనప్రగతి ఏప్రిల్ 23:-** బాదం బాలకృష్ణ క్లినికల్ ల్యాబ్ అభివృద్ధి కోసం ది కాకినాడ మర్చంట్స్ అసోసియేషన్ 2 లక్షల రూపాయిల విరాళాన్ని అసోసియేషన్ ప్రెసిడెంట్ గ్రంథి బాబ్జి ట్రస్ట్ చైర్మన్ బాదం బాలకృష్ణకి అందించారు. బాబ్జి మాట్లాడుతూ 22 సంవత్సరాల క్రితం స్థాపించిన ఈ ల్యాబ్ ప్రజలకు సేవలందిస్తూ దినదినాభివృద్ధి చెందుతుందనీ, అది మరింత అభివృద్ధి చెంది మరింతమంది ప్రజలకు ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో ఈ విరాళంను అందించినట్లు చెప్పారు. బాలకృష్ణ ది కాకినాడ మర్చంట్స్ అసోసియేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రజల సహకారం భాగస్వామ్యంతోనే ఇటు వంటి సంస్థలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. భూస్వామి, తాళ్ళూరి కనకరాజు, మండవిల్లి వెంకన్న బాబు, సూతపల్లి రాజు, మండవిల్లి రామకృష్ణ , పవన్ కుమార్ చండక్, నల్లం బాబ్జీ, గుర్రం సత్యనారాయణ, నల్లం వరహాలు బాబు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచండి: డిప్యూటీ ఈఓ రాజగోపాల్ రెడ్డి

**లింగాల మన జనప్రగతి ఏప్రిల్ 23:-** వచ్చే విద్యా సంవత్సరానికి మండల పరిధిలోని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు కృషి చేయాలని ఎంఈఓలు, ఉపాధ్యాయులను డిప్యూటీ ఈవో రాజగోపాల్ రెడ్డి కోరారు. స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో గురువారం ఉదయం పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ ఈవో రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వసతులు ఉన్నాయని వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి మండల పరిధిలోని పాఠశాలల్లో సంబంధిత ఎంఈవోలు ఉపాధ్యాయులు ప్రణాళికను ఏర్పాటు చేసుకొని విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఇందులో ప్రధానంగా ప్రభుత్వ బడుల బలోపేతానికి స్థానిక ప్రజాప్రతినిధులు సహకారం కూడా తీసుకోమని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా సైన్స్ ఆఫీసర్ రెహమాన్, పులివెందుల మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర రావు, లింగాల మండలం విద్యాశాఖ అధికారులు విశ్వనాథరెడ్డి, రామకృష్ణయ్య, అహోబిలాపురం ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాలల్లో ఉన్న విద్యార్థుల సమస్యలు

● మాజీ సీఎం దృష్టికి తీసుకెళ్లిన వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నాయకులు గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి



**కడప, మన జనప్రగతి ఏప్రిల్ 23:-** ప్రభుత్వ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించే మార్గం లేకుండా చేస్తున్న "చీకటి జీవోలు"పై వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం ఆందోళన వ్యక్తం చేసింది. కమలాపురం నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి, ఈ అంశాన్ని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థి సంఘాలను హాస్టళ్లలోకి అనుమతించకపోవడం వల్ల విద్యార్థుల సమస్యలు వెలుగులోకి రావడం కష్టమవుతోందని ఆయన అన్నారు. ఇంతకుముందు విద్యార్థి సంఘాలు ఆహారం, వసతి, భద్రత వంటి అంశాలపై సమస్యలు సేకరించి ప్రభుత్వానికి తెలియజేసేవని, ఇప్పుడు ఆ అవకాశం లేకుండా పోయిందని చెప్పారు. ఈ నిర్ణయం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, విద్యార్థుల గొంతును అణచివేస్తోందని విమర్శించారు. ప్రభుత్వం భద్రత కారణాలు చెబుతున్నప్పటికీ, విద్యార్థుల అభిప్రాయాలు వినేందుకు ప్రత్యామ్నాయ వ్యవస్థ ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. ఈ జీవోలను ప్రభుత్వం పునరాలోచించకపోతే, భవిష్యత్తులో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రం చేసే అవకాశం ఉందని హెచ్చరించారు.

## అంతరాయం లేని విద్యుత్‌ను అందిస్తాం: ఎస్సీ ఆడేపూడి సోమశేఖర్ రెడ్డి




**రాయచోటి మన జనప్రగతి ఏప్రిల్ 23:-** రాయచోటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయంలో రాయచోటి డివిజన్ పరిధిలోని విద్యుత్ అధికారులతో అన్నమయ్య జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆడేపూడి సోమశేఖర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా రాయచోటి టౌన్ మరియు మండలాలలో లోవోల్టేజ్ సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకొని వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్తును సరఫరా చేయాలన్నారు. దీనికిగాను అడిషనల్ ట్రాన్స్ఫార్మర్స్ అమర్చాలని మరియు వినియోగదారుల అవగాహన కల్పించి విద్యుత్తును ఎలా ఆదాచేయాలో సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. అంతరాయాలు తగ్గించడంలో ఎలాంటి చర్యలు గైకొనాలో అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చారు. పీఎం సూర్యాఘర్ సోలార్ రూఫ్ టాప్ మీద అవగాహన కల్పించి సోలార్ రూట్ టాప్ లను బిగించుకునే విధంగా వినియోగదారులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. అలాగే ఎస్టి ఎస్సీ వినియోగదారులకు సోలార్ రూఫ్ టాఫ్ ల ప్రోగ్రెస్ పై అడిగి తెలుసుకుని మిగిలిన సర్వీస్ లో కూడా త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. వ్యవసాయ వినియోగదారులకు 2024-25 సంవత్సరాల వరకు వినియోగదారుల అందరికి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు అమర్చడం జరిగిందని తెలిపారు. ఈ ట్రాన్స్ఫార్మర్లను అమర్చి త్వరితగతిన పనులు పూర్తిచేసి సర్వీస్ రిలీజ్ చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ ఎల్ డి లివింగ్ స్టోన్ గారు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, ఎగ్జిట్ ఇంజనీర్స్, అకౌంట్స్ ఆఫీసర్. తదితరులు పాల్గొన్నారు

## చదువుకు వెళ్లిన విద్యార్థి..మృత్యువుకు బలి..!

● తొండూరులో హృదయ విదారక ఘటన ● రోడ్డు దాటుతుండగా లారీ ఢీ.. ● పోలీసుల కేసు నమోదు..దర్యాప్తు ప్రారంభం








**పులివెందుల స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఏప్రిల్ 24:-** పులివెందుల - ముద్దనూరు ప్రధాన రహదారిలోని స్థానిక తొండూరు మండల కేంద్రంలో గురువారం ఉదయం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం స్థానికంగా విషాదాన్ని నింపింది. బస్సు స్టాప్ వద్ద రోడ్డు దాటుతున్న ఓ విద్యార్థిని లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలై అనంతరం మృతి చెందాడు. జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన గురు ప్రణీత్ (13)అనే విద్యార్థి ఉదయం పాఠశాలకు వెళ్తూ బస్టాప్ వద్ద రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విద్యార్థిని స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కడపకు, అక్కడి నుంచి వేలూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై మండల ఎస్.ఐ ఘన మద్దిలేటి వివరాలను వెల్లడిస్తూ..ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని,అయితే ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. **నిబంధనల లోపమే విద్యార్థి మృతికి కారణమా..?** ఈ రోడ్డు ప్రమాదంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు, భారీ వాహనాల రాకపోకలు ఉండే ఈ ప్రధాన రహదారిలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నప్పటికీ భద్రతా నిబంధనలు పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపిస్తున్నారు. రోడ్డు పనుల సమయంలో దుమ్ము తగ్గించే చర్యలు, స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు వంటి కనీస సదుపాయాలు కూడా ఏర్పాటు చేయలేదని విమర్శిస్తున్నారు. గతంలో పలుమార్లు సూచించినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్లక్ష్యమే ఒక చిన్నారి ప్రాణానికి కారణమైందని స్థానికులు పేర్కొంటూ, ఇకనైనా అధికారులు మేలుకొని తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ వాహన ఫిట్‌నెస్ సెంటర్ ప్రారంభోత్సవంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

● కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి





**అన్నమయ్య బ్యూరో మన జనప్రగతి ఏప్రిల్ 23:-** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం కపుగున్నేరి గ్రామంలో లివిష్ణు వేచిలి వెల్నెస్ టెస్టింగ్ & క్లినిక్ ప్రైవేట్ లిమిటెడ్ లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటోమేటడ్ టెస్టింగ్ స్టేషన్ (వాహన ఫిట్‌నెస్ సెంటర్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేంద్రాన్ని ప్రారంభించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వాహనాల ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించడం రోడ్డు భద్రతకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ఇలాంటి సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సంస్థ ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వెలుగు వివోలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ

**రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు**



**మదనపల్లి మన జనప్రగతి ఏప్రిల్ 23 :-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల సాధికారతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న కార్యక్రమాలలో భాగంగా, తంబళ్లపల్లె నియోజకవర్గ పరిధిలో ములకలచెరువు గ్రామంలో సెర్ప్ వెలుగు డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో వెలుగు ఋూా లకు 5+ స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు వెలుగు ఋూాం కు 5+ స్మార్ట్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ,"ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తున్నారు. మహిళలే కుటుంబానికి పునాది స్తంభాలు. వారి అభివృద్ధి లేకుండా సమాజ పురోగతి సాధ్యం కాదు. మహిళల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది" అని పేర్కొన్నారు. అలాగే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మహిళల సంక్షేమం, స్వావలంబన, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రత్యేకంగా పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ 5+ స్మార్ట్ ఫోన్ల పంపిణీ వల్ల వెలుగు ఋూాం ప్రభుత్వ సేవలను వేగంగా అందించడమే కాకుండా, మహిళా సంఘాల పనితీరును మరింత బలోపేతం చేయడంలో కీలకంగా ఉపయోగపడుతుందని చెప్పారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా మహిళలు డిజిటల్ లావాదేవీలు, బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ పథకాల నమోదు, ఆన్‌లైన్ సమాచార వ్యవస్థ, శిక్షణా కార్యక్రమాలు వంటి వాటిని సులభంగా వినియోగించుకొని మరింత అభివృద్ధి సాధించగలరని పేర్కొన్నారు. ఇది మహిళల స్వావలంబనకు మరో ముందడుగు అని, రాష్ట్ర ప్రభుత్వం మహిళల భవిష్యత్తు కోసం ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం. నాగేశ్వరరావు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు సత్యనారాయణ,గంగర్జున్,డి.ఎం.జి ఆనంద్ బాబు ఏపిఎంలు గంగాధర్, మధు,హరినాథ్, నరసింహులు, సుబ్రహ్మణ్యం, నారోత్తం రెడ్డి, మరియు సీసీలు, వివో ఏలు అకౌంటెంట్లు పాల్గొన్నారు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వెలుగు సంఘ సభ్యులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మాజీ మార్కెట్ చైర్మన్ రఘురామిరెడ్డి వర్ధంతి: అన్న క్యాంటీన్‌లో వెయ్యి మందికి అన్నదానం



**పీలేరు, మన జనప్రగతి ఏప్రిల్ 23:-** పీలేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ స్వర్గీయ ఎన్. రఘురామిరెడ్డి వర్ధంతి సందర్భంగా గురువారం పీలేరులోని అన్న క్యాంటీన్‌లో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పీలేరు మండలం దొడ్డిపల్లి గ్రామం శివరాంపురం కు చెందిన రఘురామిరెడ్డి కుమార్తె టి.వి ఉమ,అల్లుడు టి.వి గోపీనాథ్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దాదాపు వెయ్యి మందికి ఉచిత భోజనం అందించారు. ఈ సందర్భంగా టి.వి గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ " రఘురామిరెడ్డి జీవితాంతం రైతులు, పేదల సంక్షేమం కోసం పాటుపడ్డారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా వర్ధంతి రోజున అన్నదానం చేయడం సంతోషంగా ఉంది" అని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామమూర్తి మాట్లాడుతూ పేదల కడుపు నింపడం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఎంతో పుణ్యకార్యమని ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరు పరిగణంలో తీసుకోవాలని కోరారు. అన్న క్యాంటీన్‌కు వచ్చిన వృద్ధులు, నిరుపేదలు, కార్మికులు భోజనం చేసి రఘురామిరెడ్డి సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానిక నాయకులు, రఘురామిరెడ్డి అభిమానులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రఘురాం రెడ్డి కుటుంబ సభ్యులు, టిడిపి పీలేరు నియోజకవర్గ బీసీ అధ్యక్షులు వసంతల రాజా తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## వేపులబైలు అంకాలమ్మ గుడికి లక్ష్మీ ప్రమిదలు విరాళం

**పీలేరు మన జనప్రగతి ఏప్రిల్ 23:-** పీలేరు మండలం వేపులబైలు గ్రామ దేవత శ్రీ అంకాలమ్మ ఆలయానికి గురువారం ఆరుమడక మల్లికార్జున రెడ్డి, కుమారుడు ఆరుమడక వినోద్ కుమార్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు సుమారు 70 వేలువిలువ చేసే లక్ష్మీ ప్రమిదలను అందజేశారు. గ్రామంలోని అంకాలమ్మ గుడి అభివృద్ధిలో భాగంగా భక్తుల సౌకర్యార్థం ఆరుమడక కుటుంబం ఈ విరాళం అందించింది. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ "గ్రామ దేవత అంకాలమ్మ తల్లి ఆశీస్సులు మనందరిపై ఉండాలి. ఆలయానికి మా వంతు సహకారం అందించడం సంతోషంగా ఉంది" అని తెలిపారు. వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భవిష్యత్తులో కూడా తోడ్పాటు అందిస్తామని గ్రామదేవత అంకాలమ్మ గ్రామస్తులకు చల్లగా చూడాలని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
24 -04-2026

# అగ్ర వర్ణాల్లో పేదరికాన్ని రూపుమాపుతాం: మంత్రి సవిత



**అమరావతి మన జనప్రగతి ఏప్రిల్ 23:-** ఆర్థికంగా వెనుకబడి ఉన్న అగ్ర కులాల పేదలకు(ఈడబ్ల్యూఎస్ వర్గీయులు) కూటమి ప్రభుత్వం అండగా ఉంటోందని, వారి పేదరికాన్ని పారదోలేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఒకరిని పారిశ్రామిక వేత్తులు తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా ఈడబ్ల్యూఎస్ యువతకు ఎంఎస్ఎంఈ పార్కుల్లో ప్రాధాన్యమిస్తున్నామన్నారు. తాడేపల్లిలో కమ్మ కార్పొరేషన్ కార్యాలయాన్ని మంత్రి సవిత గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ, అందరికీ అందుబాటులో ఉండేలా ఒకే సముదాయంలో కమ్మ కార్పొరేషన్, పాలకమండలి సభ్యుల కార్యాలయాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈడబ్ల్యూఎస్ వర్గీయులకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గతంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక ఆదాయం కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. కొద్ది రోజుల కిందట ఎంఎస్ఎంఈ పార్కుల్లో వ్యాపార అవకాశాలపై మరో సదస్సు నిర్వహించామన్నారు. ఏయే రంగాల్లో ఆర్థిక వృద్ధి లభిస్తుందో వాటిపై ఈడబ్ల్యూఎస్ వర్గీయులకు అవగాహన సదస్సులు కల్పించాలన్నది కూటమి ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఈడబ్ల్యూఎస్ వర్గీయులకు గౌరవప్రద జీవనమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. 2029 నాటికి 20 లక్షల ఉద్యోగా కల్పించి తీరుతామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 22 నెలల్లో ఏపీకి రూ.25 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. ఈ ఘనత అంతా సీఎం చంద్రబాబుది, మంత్రి లోకేశ్ దేనన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత 6.25 లక్షల ఉద్యోగాలు కల్పించామన్నారు. ఉద్యోగాల కల్పనే కాకుండా.. ప్రతి ఇంటి నుంచి పారిశ్రామిక వేత్తలను తీర్చిదిద్దాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ప్రతి నియోజక వర్గంలోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని, ఆ పార్కుల్లో ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గానికి చెందిన యువతకు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు కూడా పెద్దపీట వేస్తున్నామన్నారు. బీసీ కులాలతో పాటు అగ్ర కులాల్లో పేదరికాన్ని రూపు మాపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అంతకుముందు అర్చకుల వేదమంత్రోచ్చారణాల మధ్య కార్పొరేషన్ కార్యాలయాన్ని, చైర్మన్ ఛాంబర్ ను మంత్రి సవిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బ్రహ్మయ్య చౌదరి, ఇతర కార్పొరేషన్ చైర్మన్లు నందం అబద్ధయ్య, వీరంకి వెంకట గురుమూర్తి, మల్లె ఈశ్వరరావు, ఆప్కాస్ చైర్మన్ రాంప్రసాద్, పలువురు డైరెక్టర్లు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు సమస్యలు నా దృష్టికి తెస్తే పరిష్కరిస్తా...

● ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోటపల్లి బాబు రెడ్డి



**పీలేరు మన జనప్రగతి ఏప్రిల్ 23 :-**పీలేరు పట్టణ ప్రాంతీయ వైద్యశాల నందు పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు మరియు సెక్యూరిటీ సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వైద్య బృందం, ఆసుపత్రి సిబ్బంది ఏమైనా ఇబ్బంది పెడుతున్నారా ఎలాంటి అసౌకర్యానికైనా గురి అవుతున్నారా అంటూ వైద్యశాల సంఘ సేవకులు అభివృద్ధి కమిటీ సభ్యులు అయినా కోటపల్లి బాబు రెడ్డి మరియు సురేంద్ర పోలిశెట్టి అందరినీ సమావేశపరిచి అడిగి తెలుసుకోవడమైనది గతంలో పనిచేస్తున్న ఒక సెక్యూరిటీ కార్మికుడు ప్రస్తుత ఒక సంఘ నాయకుడు పీలేరు శాసనసభ్యులు వారికి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేసి అందరిని వారి యొక్క సాధక బాధలను అడిగి తెలుసుకోవడమైనది ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది అందరూ మాకు ఎలాంటి అసౌకర్యం గాని పై అధికారులు చేదరింపులుగాని లేవని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ఒకరిద్దరు రోగుల ద్వారా చిన్నచిన్న అవరోధాలు ఉన్నప్పటికీ వారి యొక్క మానసిక పరిస్థితిని బట్టి మేము పనిచేసుకుంటూ వెళ్తున్నామని తెలిపారు రాత్రుల యందు కొంతమంది మద్యం తాగి వస్తున్నారని వారి వల్ల ఇబ్బంది కావున సెక్యూరిటీ సిబ్బందిని పెంచడం గాని పోలీస్ వారి సహాయం కానీ ఆసుపత్రి ఆవరణంలో డ్యూటీ ఉంచడం ద్వారా సౌకర్యంగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు అస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నేరాలను అరికట్టే దిశగా గాలివీడు మండల కేంద్రం

**గాలివీడులో 92 సీసీ కెమెరాలతో**

**కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభం**

**అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కనుబిల్లి**




**గాలివీడు మన జనప్రగతి ఏప్రిల్ 23:-** నేర నియంత్రణలో భాగంగా సీసీ కెమెరాలు అమర్చారు. మండలంలో నేరాల నియంత్రణను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో గాలివీడులో ఆధునిక సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కనుబిల్లి తెలిపారు. గురువారం రాయచోటి డీఎస్పీ కృష్ణమోహన్‌తో కలిసి గాలివీడు పోలీస్ స్టేషన్‌లో ఈ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఆయన ప్రారంభించారు. మండల వ్యాప్తంగా ప్రజల భద్రత కోసం మొత్తం 92 కెమెరాలను ఏర్పాటు చేయగా, అందులో 68 సోలార్ కెమెరాలు ఉండటం విశేషం. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆధునిక కాలంలో నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, ఈ వ్యవస్థ నేరస్థుల గుండెల్లో వణుకు పుట్టిస్తుందని తెలిపారు. కిడ్నాప్‌లు, దొంగతనాలు, హత్యలు వంటి నేరాలను అరికట్టడంలో నిఘా కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో సీసీ కెమెరాల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన 92 సీసీ కెమెరాల ద్వారా మండలంలోని ముఖ్య కూడళ్లు, వ్యాపార ప్రాంతాలు, నివాస ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని చెప్పారు. ఇటీవల జరిగిన మిస్సింగ్ కేసు, దొంగతనం, హత్య కేసుల ఛేదనలో కెమెరాలు ఎంతో ఉపయుక్తంగా నిలిచాయని వివరించారు.ప్రజలు, వ్యాపారులు తమ ఇళ్ల వద్ద, దుకాణాల వద్ద స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. దీనివల్ల అనుమానితులను గుర్తించడం సులభమవుతుందని తెలిపారు.కెమెరాల ఏర్పాటు కోసం సహకరించిన దాతలు, వ్యాపారులు, రాజకీయ నాయకులను ఎస్పీ శాలువాలతో సన్మానించారు.డీఎస్పీ కృష్ణమోహన్, సీఐ కృష్ణ నాయక్, ఎస్ఐ నరసింహ రెడ్డి, లక్కిరెడ్డి పల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రేపే పాలిసెట్2026

**పులివెందుల,సింహాద్రిపురంలో పరీక్ష కేంద్రాల ఏర్పాట్లు పూర్తి**

**ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ శివ శంకర్**



**సింహాద్రిపురం మన జనప్రగతి ఏప్రిల్ 23:-**రాష్ట్రస్థాయి పోటీ పరీక్ష అయిన పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పాలిసెట్2026) నిర్వహణకు పులివెందుల మరియు సింహాద్రిపురం పట్టణాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని సింహాద్రిపురంప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌డాక్టర్ ఎ. శివ శంకర్ తెలిపారు.ఏప్రిల్ 25న (శనివారం) జరగనున్న ఈ పరీక్షకు సంబంధించి ప్రభుత్వ పాలిటెక్నిక్ (సింహాద్రిపురం) సమన్వయ కేంద్రం పర్యవేక్షణలో పక్కాగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ ఏడాది సుమారు 1200 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని పులివెందుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల,అహోబిలాపురం,ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల మరియుప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సింహాద్రిపురం మండలం నీడెళ్ళ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారుపరీక్ష సమయం ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఉంటుందని విద్యార్థులను ఉదయం 10:00 గంటల నుండే కేంద్రాల్లోకి అనుమతిస్తారని,నిర్ణీత సమయం కంటే ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించ బడరు కావున విద్యార్థులు తమ హాల్ టికెట్లతో గంట ముందే కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు.పులివెందుల మరియు సింహాద్రిపురం ప్రాంతాల్లోని 10వ తరగతి విద్యార్థుల కోసం తొలిసారిగా స్థానికంగానే ఈ రాష్ట్రస్థాయి ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని అధికారులు ఆకాంక్షించారు.పరీక్షల విజయవంతానికి ఇటీవల కలెక్టరేట్‌లో పోలీస్, ఏపీఎస్ఆర్టీసీ,విద్యుత్,వైద్య ఆరోగ్య మరియు మున్సిపల్ శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు.పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా,తాగునీరు,రవాణా మరియు భద్రతా ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చర్యలు తీసుకున్నారు.ఈ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు ప్రత్యేక టౌన్ అబ్జర్వర్లు,రెవెన్యూ బృందాలు మరియు జిల్లా విద్యాశాఖ అధికారులను నియమించినట్లు సమన్వయకర్త సింహాద్రిపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.శివ శంకర్ తెలిపారు


# మహాభారత యజ్ఞంలో ఆలరించిన భీష్మ ప్రతిజ్ఞ



**రామాపురం మన జనప్రగతి ఏప్రిల్ 23 :-** మండల కేంద్రమైన రామాపురంలో బుధవారం నుంచి 15 రోజుల పాటు జరిగే మహాభారత యజ్ఞ ఘట్టం చూపరులను ఎంతో ఆకట్టుకుంటుంది మహాభారత యజ్ఞం పగలు సమయంలో హరికథ రూపంలో ప్రజలకు వివరిస్తున్నారు.మహాభారతం విన్న చదివిన ఎంతో పుణ్యమని ప్రజల భావిస్తారు ఈ మహాభారత యజ్ఞాన్ని మండల కేంద్రమైన రామాపురంలో గత 20 సంవత్సరాల నుంచి చెబుతూనే ఉన్నారు ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల ఆ ప్రాంత - ప్రజలకు మేలు జరగడమే కాకుండా సుభిక్షంగా వర్షాలు పడతాయి అనే ప్రజల నమ్మకం మహాభారత యజ్ఞాన్ని ఎలాంటి సమస్యలు లేకుండా చూడడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీ ద్వారా ప్రతి ఏడాది మహాభారత యజ్ఞం జరపడానికి దాతలు ముందుకు రావడం ఎంతో హర్షించదగ్గ విషయం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో పదిమంది కమిటీ సభ్యులు ఈ మహాభారత యజ్ఞాన్ని దగ్గరుండి ఎలాంటి వా విఘ్నాలు లేకుండా చూసుకుంటున్నారు మహాభారత యజ్ఞం జరుగుతున్న రోజులు ప్రజలకు అన్నదాన కార్యక్రమాలు చేయడం అన్నదాన కార్యక్రమాలకు దాతలు ముందుకు రావడం ఎంతో శుభ పరిణామం ఈ యజ్ఞానికి చుట్టుపక్కల గ్రామస్తులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా విశేషసంఖ్యలో పాల్గొంటున్నారు పగలు హరికథ రూపంలోనూ రాత్రి సమయాల్లో " పౌరాణిక ఘట్టాల రూపంలోనూ మహాభారతాన్ని ప్రజలకు వివరిస్తారు మహాభారత కథ వివరించడానికి తిరుపతికి చెందిన ఏ శారద తపలిస్టు సోమశేఖర్ హార్మోనియం ఏ సుదర్శన్ వయోలెన్ హేమ కుమార్ సెలు అందిస్తున్నారు ఈ కార్యక్రమానికి దగ్గరుండి చూసుకునే వారిలో రమేష్ రెడ్డి ప్రసాద్ రెడ్డి దామోదర నాయుడు భక్తవత్సల రెడ్డి నాగభసిరెడ్డి సుబ్బారెడ్డి వెంకటేశు రెడ్డప్ప రెడ్డి ఆదిన్న తదితరులు పర్యవేక్షణలో ఉన్నారు

# శ్రీ రేహునుమ ఈ టెక్నో ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఘనంగా వార్షిక వేడుకలు





**రామాపురం మన జనప్రగతి ఏప్రిల్ 23:-** మండలంలోని గువ్వల చెరువు శ్రీ రేహునుమా ఈ టెక్నో స్కూల్ లో గురువారం విద్య సంవత్సరం ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లితండ్రులు ఉపాధ్యాయులు అందరూ కూడా భాగ్య సమమై ఘనంగా నిర్వహించారు యజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సలహాలు సూచనలు తీసుకొని విద్యార్థులు దినాభివృద్ధిగా నడపబోతున్న వంటి విద్య సంస్థలో విద్యార్థుల యొక్క తరగతి దూసుకు వెళుతున్నా శ్రీ రేహునుమా ఈ టెక్నో ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ రెహునుమా, హెడ్మాస్టర్ షేక్ దర్బార్ షావలి ఉపాధ్యాయులుస్కూల్ ఇంచార్జి పిల్లిండ్ల మహేష్ శివశంకర్,కృష్ణవేణి, భాగ్య, నజిమా,అస్పియా, శ్రీలక్ష్మి ఇమ్రాన్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో విద్యార్థులకు అందిస్తున్న సహకారం పట్ల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలపారు

# 25న పిఆర్టియు -ధర్నా విజయవంతం చేయండి: రాష్ట్ర సిపిఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్

**కడప మన జనప్రగతి ఏప్రిల్ 23:-** రాష్ట్రంలో సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని కోరుతూ ఈనెల 25న విజయవాడలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని రాష్ట్ర సీపీఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్ పిలుపునిచ్చారు.2004 సెప్టెంబర్ 1 తర్వాత నియమితులైన ఉద్యోగులు, ఉపాధ్యాయులు సీపీఎస్ వల్ల నష్టపోతున్నారని, పదవీ విరమణ తర్వాత తక్కువ పింఛన్‌తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెరుగుతున్న ధరల మధ్య వేతనాలు సరిపోవడం లేదని అన్నారు.ఓపీఎస్ పునరుద్ధరణతో పాటు కేంద్ర మెమో 57 అమలు, పిఆర్సీ కమిషన్ నియామకం, కనీసం 30% ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.


# నేరస్తులను జగన్ కాపాడడం మానాలి

**అనంతబాబు రెండు రోజుల్లో లొంగిపోవాలి:టీడీపీ నేతలు వెల్లడి**



**కాకినాడ మన జనప్రగతి ఏప్రిల్ 23:-** కాకినాడ నగరంలో డ్రైవర్ దళిత సామాజిక వర్గానికి చెందిన వీధి సుబ్రమణ్యం హత్య కేసులో ముద్దాయిగా ఉన్న ఎమ్మెల్సీ పదాల అనంత ఉదయ్ భాస్కర్ బాబు (అనంతబాబు) రెండు రోజుల్లో లొంగిపోవాలని లేని పక్షంలో తాడేపల్లిలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని లక్షలాదిమంది దళితులతో ముట్టడిస్తామని తెలుగుదేశం పార్టీకి చెందిన దళిత నాయకులు స్పష్టం చేశారు. అలాగే నేరస్తుడైన అనంతబాబును కాపాడుతున్న మాజీ సీఎం జగన్ దళితులకు క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆయనను కూడా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. గురువారం కాకినాడలో కాస్మోపాలిటన్ క్లబ్లో అనంతబాబుని కాపాడుతున్న కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సీఎం జగన్ పైన పలు విమర్శలు చేశారు. అలాగే జగన్ హయాంలో దళితులపై దాడులు చేసిన వారికి పదవులు ఇవ్వడం ఇచ్చి వారిని ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. దళితుల్ని హత్యలు చేస్తున్న వైసీపీ చెందిన నాయకులను దళిత వాడల్లో తిరగనీయ మంటూ వారు హెచ్చరించారు. చంద్రబాబు దళితులలో రక్షణ కోసం పనిచేయడంతో తామంతా టీడీపీలో ఉన్నామన్నారు. ఇదే తరహా దాడులు జరిగితే జగన్, వైసీపీలకు దళితులే బుద్ధి చెప్తారని వారు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులు సరిపల్లి రాజేష్, అంబటి చిన్నా, పలివెల రవి అనంత కుమార్, పోలేపల్లి జగన్, కొల్లాబత్తుల అప్పారావు, బంగారు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో మెరిసిన అన్నమయ్య జిల్లా స్కౌట్ ఆణిముత్యం





**రాయచోటి బ్యూరో మన జనప్రగతి ఏప్రిల్ 23:-** అన్నమయ్య జిల్లా పెద్దమండ్యం మండలం, వెలిగల్లు పాఠశాలకు చెందిన స్కౌట్ విద్యార్థి బి. శైలేష్ గౌడ్ (2వ తరగతి) జాతీయ స్థాయిలో నిర్వహించిన స్పెల్ బీ పోటీలలో ద్వితీయ స్థానం సాధించి రజత పతకం అందుకోవడం జరిగిందని స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి తెలిపారు.గురువారం ఉదయం రాయచోటి డైట్‌లోని స్కౌట్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 22వ తేదీన వర్డ్ పవర్ ఛాంపియన్ షిప్ (బ్రౌజ) స్పెల్ బీ ఫైనల్స్ ముంబాయిలో నిర్వహించబడినట్లు తెలిపారు. ఈ పోటీలలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతుల మధ్య పోటీ పడి శైలేష్ ఈ ఘన విజయం సాధించడం గర్వకారణమన్నారు.మారుమూల గ్రామం నుండి వెళ్లి దేశంలోని ప్రతిభావంతులతో పోటీపడి, అన్నమయ్య జిల్లా పేరు దేశ ఆర్థిక రాజధాని ముంబైలో మారుమోగించిన శైలేష్‌ను, అలాగే అతడిని ఒక విజేతగా తీర్చిదిద్దిన స్కౌట్ మాస్టర్ మధుకర్ రెడ్డిని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ కే. సుబ్రహ్మణ్యం అభినందించారు.

# పట్టుదల, సంకల్పానికి నిలువెత్తు నిదర్శనం అపర భగీరథ మహర్షి: ఇంచార్జి డిఆర్ఓ వేంకటపతి

### కలెక్టరేట్‌లో ఘనంగా అపర భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు



**కడప మన జనప్రగతి ఏప్రిల్ 23:-** భగీరథ మహర్షి పట్టుదల, సంకల్పానికి నిలువెత్తు నిదర్శనమని, లక్ష్య నిర్దేశంతో చేసే ఏ ప్రయత్నంలోనైనా విజయాన్ని సాధించవచ్చని ఆయన జీవిత సారాంశం తెలుపుతుందని ఇంచార్జి డిఆర్ఓ వేంకటపతి అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో.. భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి డిఆర్ఓ వేంకటపతి మాట్లాడుతూ ఆశయ సాధన, అకుంఠిత దీక్ష, పట్టుదలకు నిలువెత్తు నిదర్శనం.. అపర భగీరథ మహర్షి అని కొనియాడారు. మరుగునపడిన చరిత్రకారుల జీవితాలను, మహనీయుల గొప్పతనాన్ని వెలికితీసి వారి ఆదర్శ భావాలకు అనుగుణంగా ప్రభుత్వం అధికారికంగా ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయం అన్నారు. భగీరథ మహర్షి మహాజ్ఞాని అని, పరోపకారానికి పెట్టింది పేరని, దీక్షా, సహనానికి ప్రతిరూపమని, ఎంతటి కష్టాన్నైనా లెక్కచేయకుండా అనుకున్నది సాధించే గుణం గల వారిని ఆయన అన్నారు. ఏదైనా పనిని సంకల్పించినప్పుడు అపర భగీరథునితో పోలుస్తారన్నారు. వజ్ర సంకల్పంతో లక్ష్యాలను సాధించాలని...భవిష్యత్ తరాలకు భగీరథ మహర్షి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మనందరం కూడా ఆయన బాటలో నడవాలని కోరారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ అపర భగీరథ మహర్షి యొక్క అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఇన్ని సంవత్సరాలు గడిచినా మహనీయులను, గొప్పవారిని మర్చిపోకుండా భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోష దగ్గ విషయమన్నారు. ఎంత కష్టమైన పనినైనా విజయం సాధించడంలో అపర భగీరథ మహర్షికే చెల్లిందని ప్రశంసించారు. పలువురు బీసీ, సగర, సంఘం సభ్యులు మాట్లాడుతూ.. భగీరథ మహర్షి సేవానిరతి గొప్పదని, దేశం గర్వించదగ్గ మహనీయులలో ఆయన ఒకరని కొనియాడారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సాగు నీరందించాలనే గొప్ప ఆశయంతో.. నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించి అపర భగీరథుడయ్యారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో మరుగున పడిన మహనీయుల ఆశయాలను, భావాలను ఈనాటి యువతరానికి తెలియజేయాలని.. ఇటువంటి కార్యమాలను చేపట్టడం హర్షణీయమన్నారు. దృఢ సంకల్పం ఉంటే ఎంత కష్టతరమైన పనైనా సాధించవచ్చునని భగీరథ మహర్షిని చరితం ద్వారా మనం నేర్చుకోవాలన్నారు. అంతేకాకుండా.. పట్టుదల, కష్టానికి మారు పేరుగా గుర్తింపబడిన సగర వంశం, ఉప్పర జాతి ఆవిర్భావం, భగీరథ జీవిత సారాంశాన్ని వారు క్షుణ్ణంగా వివరించారు. ముందుగా భగీరథ మహర్షి చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎస్ క్రిష్ణ, యాదవ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ యాదవ్, సగర సంఘం సలహాదారు వెంకటయ్య,జిల్లా సగర సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు,జిల్లా ఉప్పర జిల్లా అధ్యక్షులు సానే శ్రీనివాసులు, సగర కమ్యూనిటీ సభ్యులు అనురాధ,వివిధ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ప్రతినిధులు, పలువురు బీసీ, సగర,ఉప్పర కుల సంఘ నాయకులు, కలెక్టరేట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల భాస్కరరావు పార్థివ దేహానికి నివాళులర్పించిన జనసేన రాజారెడ్డి



**తిరుపతి మన జనప్రగతి ఏప్రిల్ 23:-** జనసేన పార్టీ పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తండ్రి మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు పార్థివ దేహానికి తిరుపతి జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి నివాళులర్పించారు. గురువారం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో మంత్రి మనోహర్ నివాసంలో భాస్కర్ రావు పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. భాస్కరరావు పార్థివదేహానికి నివాళులర్పించేందుకు పద్మ భూషణ్ మెగాస్టార్ చిరంజీవి విచ్చేశారు.

## 9మంది ఎంబీఏ విద్యార్థులు ఇంటర్న్ షిప్‌కు ఎంపిక



**కడప, మన జనప్రగతి, ఏప్రిల్,23:-** యోగి వేమన విశ్వవిద్యాలయం బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థుల 9మంది ఇంటర్న్ షిప్ కు ఎంపికయ్యారు. విజయవాడలోని వి.ఎల్ కోచింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ సెంటర్ సహకారంతో ఎంబీఏ విద్యార్థుల కోసం ఇంటర్న్‌షిప్ ఎంపిక కార్యక్రమాన్ని గురువారం విశ్వవిద్యాలయం విభాగాధిపతి డాక్టర్ పి.సరిత ఆధ్వర్యంలో వైవియూలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 70 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 9 మంది హైదరాబాద్‌లోని టెక్ మహేంద్ర ఇతర స్టార్టప్ కంపెనీలలో 2 నెలల ఇంటర్న్‌షిప్ కార్యక్రమానికి ఎంపికయ్యారు. వి.ఎల్ కోచింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ సెంటర్ సీఈఓ శ్రీ వెంకటేష్, హెచ్ఆర్ టీమ్ లీడర్ లక్ష్మీ కృష్ణ , శివ ఎంపికలను నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఎంబీఏ శాఖ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# జనగణన ప్రాముఖ్యతను గుర్తెరిగి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలి

### రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు స్టేట్ నోడల్ ఆఫీసర్ ఫర్ సెన్సెస్-2027 ఎస్ ఎస్ రావత్

### జన గణన పై ప్రజల్లో అవగాహన కలిగించే వీడియో లను ఆవిష్కరించిన రాష్ట్ర సెన్సెస్ నోడల్ అధికారి



**తిరుపతి మన జనప్రగతి ఏప్రిల్ 23:-** జన గణన ప్రాముఖ్యతను గుర్తెరిగి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు సెన్సెస్-2027 స్టేట్ నోడల్ అధికారి ఎస్.ఎస్.రావత్ పేర్కొన్నారు గురువారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సెన్సెస్ -2027 ఫేజ్ -1 ఇళ్ల గణన కార్యక్రమం పై సమీక్షా సమావేశంలో రాష్ట్ర సెన్సెస్ ఆపరేషన్ మరియు సిటిజన్ రిజిస్ట్రేషన్ డైరెక్టర్ జె.నివాస్, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ లతో కలసి సెన్సెస్-2027 స్టేట్ నోడల్ అధికారి సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధనలో భాగంగా 2027 జనగణన సమర్థవంతంగా చేపట్టాలన్నారు. భారతదేశ జనాభా సుమారు 150 కోట్లు కాగా, ఆంధ్రప్రదేశ్ జనాభా సుమారు 5.5 కోట్లుగా ఉందన్నారు. మన రాష్ట్ర జనాభా యూరప్‌లోని అనేక దేశాల కంటే ఎక్కువగా ఉండటం గమనార్హమన్నారు. ఈసారి జనాభా గణనను పాత పద్ధతిలో కాకుండా పూర్తిగా మొబైల్ యాప్ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఇంటిని లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ ఆధారంగా జియో-ట్యాగింగ్ చేయడం ద్వారా ఖచ్చితత్వాన్ని నిర్ధారించగలమన్నారు. రాష్ట్రంలో మే 1 నుండి మే 30 వరకు గృహాల జాబితాను (హౌస్ లిస్టింగ్) సేకరించడం జరుగుతుందన్నారు. తిరుపతి జిల్లాలోని గ్రామ మరియు వార్డు సచివాలయాల నెట్‌వర్క్‌ను ఈ ప్రక్రియలో సమర్థవంతంగా వాడుకోవాలన్నారు. మెప్మా, నరేగా, సెర్ఫ్ సిబ్బందిని వినియోగించడం ద్వారా ఇళ్ల గణనను వంద శాతం చేపట్టేందుకు వీలుందన్నారు. వీటి పై ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తే ఈ కార్యక్రమం మరింత విజయవంతం అవుతుందన్నారు. ప్రజలందరూ ఈ గణన ప్రక్రియలో పాల్గొని, ఎన్యూమరేటర్లకు సరైన సమాచారం అందించి జిల్లా అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సెన్సెస్ ఆపరేషన్ మరియు సిటిజన్ రిజిస్ట్రేషన్ డైరెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ 15 సంవత్సరాల తరువాత 30 రోజుల పాటు సెన్సెక్స్ కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాయన్నారు. సెన్సెస్ పై అధికారులందరూ ప్రత్యేక దృష్టి సారించి వివరాలను సేకరించాలన్నారు. తహశీల్దార్లు, ఎంపిడిఓ లు తమ మండల పరిధిలోని ఇళ్ల గణన శాస్త్రీయంగా చేపట్టాలన్నారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా గ్రామ సరిహద్దులు మార్పులు జరిగి ఉంటే వాటికి అనుగుణంగా సెన్సెస్ కార్యక్రమం చేపట్టాలన్నారు. నోడల్ అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్ళినప్పుడు ఇళ్ల గణనలో ఎన్యూమరేటర్ లకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న సెల్ఫ్ ఎన్యూమరేషన్ మరియు ఇళ్ల గణన పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర నోడల్ అధికారికి వివరించారు. జిల్లాలో సెల్ఫ్ ఎన్యూమరేషన్ 16.04.2026 నుండి 30.04.2026 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామ స్థాయి వరకు గల వారి సిబ్బందిని సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకునే విధంగా ఆదేశాలిచ్చామన్నారు. అలాగే వీడియో కాన్ఫరెన్స్ ను సైతం ఏర్పాటు చేసి జిల్లాలోని చార్జ్ సెన్సెస్ మరియు అసిస్టెంట్ చార్జ్ ఆఫీసర్ లు టెక్నికల్ అసిస్టెంట్ లు, సూపర్వైజర్ లు ఎన్యూమరేటర్ లకు వారి పరిధిలోని ఉద్యోగులు వివిధ సంస్థల ప్రతినిధులు, స్వయం సహాయక సభ్యులకు విస్తృత ప్రచారం గావించి తద్వారా సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకునేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. దీనితో పాటు జిల్లా కేంద్రంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానం పై అవగాహన కల్పించామన్నారు. మండల స్థాయిలో చార్జ్ సెన్సెస్ అధికారులుగా 36 మంది తహశీల్దార్ లను, అడిషనల్ చార్జ్ సెన్సెస్ అధికారులుగా 35 మంది ఎం పి డి ఓ లను, అసిస్టెంట్ చార్జ్ ఆఫీసర్/సెన్సెస్ క్లర్క్ ఇంచార్జ్ ఆఫీస్ గా 36 మంది డిప్యూటీ తహశీల్దార్లను నియమించడం జరిగిందన్నారు. పట్టణ స్థాయిలో 5 మున్సిపాలిటీ లలో మున్సిపల్ కమిషనర్లను చార్జ్ సెన్సెస్ అధికారులుగా వారి కింది స్థాయి సిబ్బందిని అసిస్టెంట్ చార్జ్ సెన్సెస్ అధికారులుగా నియమించామన్నారు. ఈ సందర్భంగా జనగణనపై అవగాహన కల్పించే లఘు చిత్రాలు మరియు నందమూరి బాలకృష్ణ, పి.వి. సింధులు రూపొందించిన ప్రత్యేక సందేశాత్మక వీడియోలను రావత్ ఆవిష్కరించారు.

సమావేశంలో రాష్ట్ర సెన్సస్ డైరెక్టర్ జె. నివాస్, తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పాల్గొన్నారు. జిల్లాలో సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఏప్రిల్ 16 నుంచి 30 వరకు జరుగుతోందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమం లో డిఆర్ఓ నరసింహులు, డిఎఫ్ఓ సాయిబాబా, జిల్లా లోని ఆర్ డి ఓ లు, సెన్సెస్ మరియు అసిస్టెంట్ సెన్సెస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థులకు జనాభా లెక్కల పై అవగాహన సదస్సు



**లింగాల మన జనప్రగతి ఏప్రిల్ 23:-** 2027 జనాభా లెక్కల సేకరణ పై విద్యార్థులలో అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం పెద్దకుడాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించిన కార్యక్రమానికి డిప్యూటీ ఇంకో రాజగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు తగుసూచనలు చేయడమే కాకుండా విజేతలైన వారికి మెడల్స్ ప్రధానం చేయడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారులు బి రామకృష్ణయ్య, సి విశ్వనాథరెడ్డి, పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ వాసుదేవ రెడ్డి, జిల్లా మాజీ డిఎస్ఓ రెహమాన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఎమ్మార్సీ సిబ్బంది హాజరయ్యారు.

# హంతకుల ఫ్యాక్టరీ వైసీపీ: మంత్రి సవిత

- ఉత్తమ నాయకులను, కార్యకర్తలను తీర్చిదిద్దుతున్న టీడీపీ
- వైసీపీ మాత్రం రప్పారప్పా అంటోంది
- చంపడం, బెదిరించడం జగన్ పార్టీకి అలవాటే
- జగన్‌ది సైకోయిజం
- పెద్ద దస్తగిరి భార్యకు సమాధానం చెప్పే ధైర్యం జగన్ కు లేదు
- అందుకే ఆ కుటుంబాన్ని పరామర్శించలేదు: మంత్రి సవిత



**అమరావతి మన జనప్రగతి ఏప్రిల్ 23:-** సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని టీడీపీ ఉత్తమ నాయకులను, కార్యకర్తలను తయారు చేస్తుంటే, వైసీపీ హంతకుల ఫ్యాక్టరీగా మారిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తీవ్రంగా విమర్శించారు. జగన్ కు ఆది నుంచి శవ రాజకీయాలు చేయడం అలవాటుగా మారిందన్నారు. తండ్రి శవంతో కొద్ది కాలం, బాబాయ్ గొడ్డలిపోటుతో మరికొన్ని రోజులు శవ రాజకీయాలు చేశారన్నారు. దళిత బిడ్డ సుబ్రహ్మణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును నెత్తినపెట్టుకుని రాజకీయాలు చేస్తున్న జగన్ ది సైకోయిజమని మండిపడ్డారు. గురువారం తాడేపల్లిలో తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. హత్యలు చేయడం, సాక్షులను లోబరుచుకోవడం, వినకుంటే వారి కుటుంబ సభ్యులను చంపుతామని బెదిరించడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారిందన్నారు. చివరికి సహకరించిన పోలీసులను, అధికారులను సైతం బెదిరించడానికి వెనుకాడడం లేదన్నారు. నేడు ఎమ్మెల్సీ అనంతబాబు కూడా అదే రీతిలో సాక్షులను బెదిరించాడన్నారు. కూటమి ప్రభుత్వంలో పోలీసులు చట్ట ప్రకారం పనిచేస్తున్నారని, హంతకులను, రౌడీలను విడిచిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సాక్షులు ఎవరి బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని, వారికి పోలీసులు, ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి సవిత భరోసా ఇచ్చారు.

**జగన్‌ది సైకోయిజం**

స్వర్ణాంధ్ర ప్రదేశ్ రూపకల్పనకు సీఎం చంద్రబాబు రేయింబవళ్లు కష్టపడుతుంటే, వైసీపీ నాయకులు రప్పా రప్పా అంటూ హత్యలకు, దౌర్జన్యాలకు పాల్పడడం క్షమించరాని నేరమని మంత్రి సవిత మండిపడ్డారు. జగన్ రెడ్డి అధికార దాహానికి ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు బలైపోతున్నారన్నారు. పెద్దదస్తగిరి, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, అమర్నాథ్ గౌడ్, సింగయ్యలాంటి వారందరూ అణగారిన వర్గాలకు చెందిన వారే వైసీపీ అకృత్యాలకు బలైపోయారన్నారు. వైసీపీ కార్యకర్తలు ఆలోచించుకోవాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. టీడీపీ నాయకులుగాని, కార్యకర్తలుగాని రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, జగన్ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడని, వైసీపీ కార్యకర్తలు గమనించాలని సూచించారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని టీడీపీ ఉత్తమ నాయకులను, కార్యకర్తలను తయారు చేస్తుంటే, వైసీపీ హంతకుల ఫ్యాక్టరీగా మారిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. దళిత బిడ్డ సుబ్రహ్మణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును నెత్తినపెట్టుకుని రాజకీయాలు చేస్తున్న జగన్ ది సైకోయిజమని మంత్రి సవిత మండిపడ్డారు.

**జగన్ ఎందుకు పరామర్శించలేదు..?**

పెద్ద దస్తగిరి కుటుంబాన్ని కడపలో పర్యటిస్తున్న జగన్ రెడ్డి ఎందుకు పరామర్శించలేదని మంత్రి సవిత ప్రశ్నించారు. శవ రాజకీయాలు జగన్ కు అలవాటేనని, కాని, బీసీ సామాజిక వర్గానికి చెందిన పెద్ద దస్తగిరి కుటుంబాన్ని మాత్రం ఓదార్చలేదని అన్నారు. పెద్ద దస్తగిరి భార్యకు సమాధానం చెప్పే ధైర్యం లేకే జగన్ ముఖం చాటేశారని మండిపడ్డారు. 'నీ కోసం నా భర్త చేయరాని పనులన్నీ చేస్తే... నా పసుపు కుంకుమలను చెరిపేస్తావా..?' అని పెద్ద దస్తగిరి భార్య రవణమ్మ అడిగే ప్రశ్నకు జగన్ వద్ద సమాధానం లేదన్నారు. అందుకే, ఆయన పెద్ద దస్తగిరి కుటుంబాన్ని పరామర్శించలేదని మంత్రి సవిత తెలిపారు.

## రెండు చేతులు కోల్పోయాడు ....ఆర్థిక సహాయం చేయండి

**చిట్వేలి మన జనప్రగతి ఏప్రిల్ 23:-** కరెంట్ షాక్ తగిలి రెండు చేతులు కోల్పోయిన వ్యక్తికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని రాజుగుంట సర్పంచ్ గుత్తి నరసింహ కోరారు. చిట్వేలి మండలం సి కందులవారిపల్లి పంచాయతీకి చెందిన మల్లికా కార్తీక్ కొత్తపల్లి సబ్ స్టేషన్ పరిధిలో లైన్ మెన్ కు సహాయకుడిగా పనిచేస్తూ ఉండేవారు. కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి రెండు చేతులు కోల్పోయాడు. రెండు చేతులు కోల్పోయిన నిరుపేద మల్లికా కార్తీక్ ఏ పని చేయలేక ఇంటికే పరిమితమయ్యారు. రాజుగుంట సర్పంచ్ గుత్తి నరసింహ తిరుపతిలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఏపీ ఎస్పీడీసీఎల్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ రవిశంకర్ ను కలిసి రెండు చేతులు కోల్పోయిన మల్లికా కార్తీక్ కు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. ఏ పని చేయలేక నిస్సహాయ స్థితిలో ఉన్న మల్లికా కార్తీక్ ను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174